నేటి కందం- నేటికి అందం

కూబరమగు నగరముగా
ప్రాబల్యమ్మున్న హైదరాబాద్ లోనన్
"గ్లోబలు సమ్మిటు" జరుగగ
రాబడి ప్రజలకు పెరుగు తెలంగాణాలోన్ !!

(హైదరాబాద్ లో గ్లోబల్ సమ్మిట్ జరగడం వలన పెట్టుబడులు వచ్చి తెలంగాణా ప్రజలకు రాబడి పెరుగుతుంది.)

-రాధశ్రీ
సెల్:9494481210





# నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com



వందేమాతర గేయం
వివాదాల పాత కట్ట
విప్పుడేల నేడు దాన్ని
విద్వేషాలు రెచ్చగొట్ట
చరణాల తొలిగింపు
చర్య నాడు ఘనకార్యం
రాజ్యంలో లౌకికత్వ
రక్షణకది అనివార్యం

చురక

-వేల్పుల నారాయణ
9440433475





హైదరాబాద్ బుధవారం 10-12-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93• Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:100 పేజీలు:6 వెల: రూ.1/-


# గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి.




హైదరాబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్ గా విష్కరించుకోవడం సంతోషకరమన్నారు..నాలుగు కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9న తెలంగాణ ఏర్పాటును ప్రకటించింది.

ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది.

ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ గారు తెలంగాణ ఇచ్చారు. సోనియా గాంధీ గారి జన్మదినం డిసెంబరు 9 నే? అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం, సోనియా గాంధీ గారి పుట్టినరోజు జరుపుకోవడం మన అందరికీ సంతోషదాయకం. డిసెంబర్ 9, 2009 న సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజు ఇది ఆ ప్రకటన తెలంగా ప్రజలకు సంతోషాన్ని ఇచ్చింది.. ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది.

అందుకే ప్రజా ప్రభుత్వంలో ఈ రోజుని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం అందులో భాగంగానే గత ఏడాది సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పరిపాలనలో ఒక స్ఫూర్తి తీసుకొచ్చాం ఇవాళ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకున్నాం 2004 లో కరీంనగర్ గడ్డపై నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ మాట ఇచ్చారు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన ఉత్సవాలను జరుపుకుంటామన్నారు.

# ప్రయాణికులు ఇబ్బంది పడితే యాజామాన్యాలదే బాధ్యత రామ్మోహన్ నాయుడు

న్యూ ఢిల్లీ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: రోస్టరింగ్ విషయంలో ఇండిగోలో సమస్య తలెత్తిందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇండిగో సాఫ్ట్ వేర్ సమస్యలపై విచారణకు ఆదేశించామని అన్నారు. ఇండిగో సంక్షోభంపై లోక్ సభ లో కేంద్రమంత్రి వివరణ ఇచ్చారు. ఇండిగో సమస్యలపై ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రతపై రాజీపడే ప్రసక్తే లేదని, ప్రయాణికులు ఇబ్బంది పడితే యాజామాన్యాలే బాధ్యత వహించాలని సూచించారు. జవాబుదారీతనంగా వ్యవహరించాల్సిన అవసరం వారిపై ఉందని తెలియజేశారు. ఎంత పెద్ద విమాన సంస్థ అయినా.. ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలతో పౌరులు ఇబ్బందులు పడకూడదు..

## -ఇండిగో సంక్షోభంపై ప్రధాని మోదీ

న్యూ డిల్లీ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఇండిగో సంక్షోభం పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ప్రభుత్వం రూపొందించిన నియమ, నిబంధనలు పౌరులను ఇబ్బందులకు గురిచేయకుండా చూసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇవాళ ఉదయం బీజేపీ నేతృత్వంలో ఎన్డీయే భాగస్వామ్య పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇండిగో సంక్షోభం గురించి ప్రధాని ప్రస్తావించారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజుజు తెలిపారు. ఇండిగో సంక్షోభంపై ప్రధాని స్పందనకు సంబంధించిన వివరాలను కిరెన్




రిజుజు మీడియాతో పంచుకున్నారు. 'దేశంలోని ఏ పౌరుడూ ప్రభుత్వం నుంచి ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా చూసుకోవడం మన బాధ్యత. నియమాలు, నిబంధనలు మంచివే.. కానీ వాటిని వ్యవస్థను మెరుగుపరచడానికి మాత్రమే ఉపయోగించాలి ప్రజలను వేధించడానికి కాదు సామాన్య పౌరుల్ని ఇబ్బందిపెట్టే చట్టం, నిబంధన ఉండకూడదు' అని ప్రధాని పేర్కొన్నట్లు కిరెన్ రిజుజు తెలిపారు.

# భారత్‌లో స్టార్‌లింక్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రకటించలేదు : మస్క్ సంస్థ

న్యూ డిల్లీ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన స్టార్‌లింక్ సంస్థ శాటిలైట్ వ్యవస్థ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించేందుకు భారత్‌లో రంగం సిద్ధమైన విషయం తెలిసిందే. ఈ సేవలను వచ్చే నెల నుంచి ప్రారంభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరలను సంస్థ ప్రకటించినట్లు నిన్న వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. స్టార్‌లింక్ ఇంటర్నెట్ రెసిడెన్షియల్ ప్లాన్ ధర నెలకు రూ.8,600, శాటిలైట్ డిష్ కిట్ ధర రూ.34,000 అని స్టార్‌లింక్ వెబ్‌సైట్‌లో కనిపించింది.అయితే, దీనిపై సంస్థ తాజాగా స్పందించింది. స్టార్‌లింక్ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరలను తాము ఇంకా ప్రకటించలేదని వెల్లడించింది. వెబ్‌సైట్‌లో ధరలు చూపడాన్ని కాన్ఫిగరేషన్ గ్లిచ్ గా పేర్కొంది. అవి వలం డమ్మీ డేటా మాత్రమేనని స్పష్టం చేసింది. అసలు ధరలు ఇంకా ఫిక్స్ చేయలేదని వెల్లడించింది. ప్రభుత్వ అనుమతులు పూర్తయ్యాకే సేవలు ప్రారంభమవుతాయని క్లారిటీ ఇచ్చింది.స్టార్‌లింక్ బిజినెస్ ఆపరేషన్ లారెన్ డ్రేయర్ ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా స్పష్టతనిచ్చారు. స్టార్‌లింక్ సేవలు భారత్‌లో ఇంకా ప్రారంభించలేదని, కంపెనీ కస్టమర్ ఆర్డర్‌లను అంగీకరించడం లేదని స్పష్టం చేశారు. 'స్టార్‌లింక్ ఇండియా వెబ్‌సైట్ లైవ్‌లో లేదు. కస్టమర్లకు సర్వీస్ ధరలను ఇంకా ప్రకటించలేదు. కాన్ఫిగరేషన్ లోపం కారణంగా వెబ్‌సైట్‌లో ధరలు కనిపించాయి. అవి కేవలం డమ్మీ డేటా మాత్రమే' అని పేర్కొన్నారు.

# ఇండోనేషియాలో భారీ అగ్ని ప్రమాదం.. 20 మంది సజీవ దహనం





న్యూఢిల్లీ, డిసెంబర్ 9:ఇండోనేషియాలో ఘోర విషాదం చోటు చేసుకుంది. ఆ దేశ రాజధాని జకార్తాలో ఓ ఏడు అంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు 20 మంది సజీవ దహనమయ్యారు అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. అయితే.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

మంగళవారం మధ్యాహ్నం వేళ.. సెంట్రల్ జకరాలో ఈ ప్రమాదం జరిగింది. తొలుత.. మొదటి అంతస్తులో మంటలు చెలరేగగా.. ఆ వెంటనే పైఅంతస్తులకూ వ్యాపించాయి. ఉవ్వెత్తున ఎగిసిపడిన మంటలతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సహాయక బృందాలు రంగంలోకి దిగి.. తీవ్రంగా శ్రమించి మంటలను ఆర్పివేశారు. అప్పటికే 20 మంది మంటల్లో చిక్కుకుని మృతిచెందారు. వారిలో 15 మంది పురుషులు, ఐదుగురు మహిళలు ఉన్నారు. మరికొందరు గాయపడగా.. వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు.

ప్రమాదానికి గురైన భవనంలో టెర్రా డ్రోనఖ అనే ఇండోనేషియా సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు అక్కడి అధికారి తెలిపారు. భవనంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో.. కొందరు నిచ్చెనల ద్వారా భవనం పైకెక్కి సురక్షితంగా బయటపడ్డారు. ప్రస్తుతం.. వారు బిల్డింగ్‌పై నిల్చుని సహాయం కోసం అభ్యర్థిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.అయితే.. అగ్ని ప్రమదానికి గల కారణాలపై ఇంకా ఎలాంటి స్పష్టతా రాలేదు. మంటల్ని పూర్తిగా అదుపులోకి తెచ్చి, సహాయక చర్యలన్నీ ముగిశాకే స్పష్టమైన వివరాలు అందజేస్తామని అధికారులు పేర్కొన్నారు.

# సమ్మిట్ రెండవ రోజున తెలంగాణ రాష్ట్రానికి వివిధ రంగాలలో -1,11,395 కోట్లకు పైగా పెట్టుబడులు

హైదరాబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండవ రోజు సైతం పెట్టుబడుల వరద కొనసాగింది. సమ్మిట్ రెండవ రోజున తెలంగాణ రాష్ట్రానికి వివిధ రంగాలలో ?1,11,395 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. మొత్తం రెండు రోజుల్లో కలిపి సుమారు ?3 లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు కుదిరాయి.రెండవ రోజు రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, అరబిందో ఫార్మా, హెటెరో, మరియు భారత్ బయోటెక్ వంటి ప్రధాన సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. లంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ: రాష్ట్ర ప్రభుత్వం యొక్క 2047 నాటికి తెలంగాణను వి3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# తమిళ స్టార్ హీరో విజయ్ బహిరంగ సభ.. తుపాకీతో చొరబాటుకు యత్నించిన వ్యక్తి

## అతడిని నిలువరించి అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది

చెన్నై డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తమిళ స్టార్ హీరో విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీల ఎన్నికల్లో తన పార్టీ తమిళగ వెట్రి కళగం పోటీ చేసేందుకు అంతా సిద్ధం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆయన బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. అయితే తాజాగా విజయ్ నిర్వహించిన ఓ బహిరంగ సభలోకి ఓ వ్యక్తి తుపాకీతో వచ్చేందుకు యత్నించాడు. పుదుచ్చేరిలో నిర్వహించిన టివికె సదస్సులో ఈ ఘటన చోటు చేసుకుంది. తుపాకీతో సదరు వ్యక్తి వేదిక వైపునకు దూసుకొచ్చాడు. ఇది గమనించిన భద్రతా అయితే సిబ్బంది అతడిని నిలువరించి.. అదుపులోకి తీసుకున్నారు. గతంలో కరూర్‌లో విజయ్ నిర్వహించిన సభలో తొక్కిసలాట జరిగి 40 మందికిపైగా మృతి చెందగా.. 100 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటన తర్వాత విజయ్ చాలాకాలం తర్వాత విజయ్ మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారు.

# 2026 ఐపీఎల్ కోసం ఆటగాళ్ల వేలం.. దాంట్లో 240 మంది భారతీయ క్రికెటర్లు

అబుదాబి డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: 2026 ఐపీఎల్ సీజన్‌కు డిసెంబర్ 16వ తేదీన ఆటగాళ్ల వేలం జరగనున్నది. ఆ వేలంలో సుమారు 350 క్రికెటర్లు పాల్గొననున్నారు. దాంట్లో 240 మంది భారతీయ క్రికెటర్లు ఉన్నారు. టీ20 క్రికెట్ లీగ్ కోసం అబుదాబిలో వేలం జరగనున్నది. సౌతాఫ్రికా బ్యాటర్ క్వింటన్ డీకాక్.. వేలం తుది లిస్టులో చేరాడు. వన్డే రిటైర్మెంట్ నుంచి వెనక్కి వచ్చిన అతను.. తాజా భారత్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. కోటి బేస్‌ప్రైజ్‌పై అతను అందుబాటులో ఉన్నాడు. ఆసీస్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ కూడా 2 కోట్ల బేస్‌ప్రైజ్‌పై వేలానికి రెఢీ అయ్యాడు. 2021లో చివరిసారి స్టీవ్ స్మిత్ ఐపీఎల్ ఆడాడు. వాస్తవానికి ఐపీఎల్ ప్లేయర్ ఆక్షన్ కోసం 1390 మంది రిజిస్టర్ చేసుకున్నారు. దాంట్లో నుంచి 350 మందిని షార్ట్‌లిస్ట్ చేశారు. తొలి సెట్‌లో భారత బ్యాటర్లు పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్.. 75 లక్షల బేస్‌ప్రైజ్‌పై వేలంలో నిలిచారు. ఇక ఆసీస్ ప్లేయర్ కెమరూన్ గ్రీన్, జేక్ ఫ్రేజర్ మెక్‌గార్క్, కివీస్ ప్లేయర్ డేవాన్ కాన్వే, సౌతాఫ్రికా బ్యాటర్ డేవిడ్ మిల్లర్ 2 కోట్ల బేస్‌ప్రైజ్‌పై లిస్టులో ఉన్నారు. తాజాగా జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో అత్యధిక రన్స్ చేసిన కునాల్ చండేలా, వికెట్లు తీసిన అశోక్ కుమార్ 2 కోట్ల బేస్‌ప్రైజ్‌లో ఉన్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఈసారి ప్లేయర్ల కోసం 64.3 కోట్లతో వేలంలో పాల్గొననున్నది.

అయిదు సార్లు టోర్నీ గెలిచిన చెన్నై జట్టు 43.4 కోట్లతో , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 25.5 కోట్ల పర్స్‌మనీతో వేలంలో పాల్గొననున్నాయి. ఈసారి వేలం కోసం 21 మంది ఇంగ్లండ్ క్రికెటర్లు పోటీపడుతున్నారు. వికెట్ కీపర్, బ్యాటర్ జేమీ స్మిత్, గస్ అట్కిన్‌సన్, లివింగ్‌స్టోన్, బెన్ డక్కెట్ రేసులో ఉన్నారు.ఆస్ట్రేలియాకు చెందిన 19 మంది ఆటగాళ్లకు వేలంలో పాల్గొంటున్నారు. దాంట్లో గ్రీన్ టాప్ లిస్టులో ఉన్నారు. జోష్ ఇంగ్లిష్, షార్ట్, కూపర్ కొన్నలీ, వెబ్‌స్టర్ కూడా ఉన్నారు. 15 మంది దక్షిణాఫ్రికా ఆటగాళ్లలో డీకాక్, మిల్లర్ ఉన్నారు. ఫాస్ట్ బౌలర్లు నోర్జే, లుంగి ఎంగిడి, గెరాల్డ్ కోయిట్జ్, ముల్డర్ ఉన్నారు. వెస్టిండీస్‌కు చెందిన అల్జరీ జోసెఫ్, షామర్ జోసెఫ్, అకీమ్ అగస్టీ, షాయ్ హోప్, రోస్టన్ చేజ్‌తో పాటు 9 మంది ఉన్నారు.

శ్రీలంక క్రికెటర్లలో హసరంగ, దునిత్ వెల్లలగే, తీక్షణ, ట్రావీన్ మాథ్యూ, నిషాంక, కుశాల్ మెండిస్, పెరీరా ఉన్నారు.కాన్వే, రవీంద్రతో పాటు 16 మంది కివీస్ క్రికెటర్లు వేలంలో ఉన్నారు. ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన గుర్బాస్, నవీన్ ఉల్ హక్‌తో పాటు మొత్తం 19 మంది ప్లేయర్లు వేలం జాబితాలో ఉన్నారు.

# పరిశ్రమిక మల్లేపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బోయిని రమేష్ ను గెలిపించాలి-మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు

సంగారెడ్డి డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మల్లేపల్లి గ్రామం ఇంకా అభివృద్ధి చెందాలని అందు కోసం 4 సార్లు ఏకగ్రీవంగా కార్మిక నాయకుడు అయినా బి. రమేష్ ను ఎక్కువ మెజారిటీ తో గెలిపించుకోవాలని, మాజీ మండల అధ్యక్షుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు రాజేశ్వరరావు దేష్ పాండే అన్నారు, మల్లేపల్లి గ్రామంలో జరిగినా ప్రజా ర్యాలీ,బహిరంగ సభలో జరిగినా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,తమ హయంలో అనేక పరిశ్రమలు స్థాపించి,మల్లేపల్లి గ్రామం తో పాటు,చుట్టు పక్కల గ్రామాలైన గోపులారం,తెర్పోల్, గుంత పల్లి ,గొల్లపల్లి గ్రామాల తో పాటు ,ఇతర రాష్ట్రాల నుండి వేల మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు, తమ తర్వాత అధి కారంలోకి వచ్చిన కంపెనీలో ఒక్కరికి కూడా పర్మనెంట్ ఉద్యోగం చెయ్యలేదని విమర్శించారు. ఇప్పటికైనా ,కార్మిక,కూలీలు,యువకులు,యువతి ,ప్రజల పక్షాన ఉండే,మృది

# నారాయణపేట జిల్లాలో రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం

నారాయణపేట జిల్లా, డిసెంబర్ 9: నారాయణపేట జిల్లా మాగనూరు మండలంలో రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తాళంకేరి, గురురావు లింగంపల్లి గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను ఆయా గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురురావు లింగంపల్లి గ్రామ సర్పంచ్‌గా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఈడికి లక్ష్మీదేవమ్మను, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆంజనేయులు సిద్ధను ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్నారు.

అలాగే తాళంకేరి గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఉప్పరి పోలమ్మ సర్పంచ్‌గా, ఇండిపెండెంట్ అభ్యర్థి శ్యామ్ సుందర్‌ను ఉపసర్పంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచ్, ఉప సర్పంచ్‌లను ఘనంగా సన్మానం చేసి స్వీట్లు తినిపించుకున్నారు

# బాసర ద్వాదశ జ్యోతిర్లింగ మందిరంలో ఘనంగా మాసోత్సవం

బాసర డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో చదువుల తల్లి బాసర మహా సరస్వతి దేవాలయం సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివ లింగస్థాప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము) మాసోత్సవమ మరియు ఆరుద్ర నక్షత్ర ప్రయుక్తముగా ప్రత్యేక పూజా కార్యక్రమములు ,హోమములు అన్నదానము ఘనంగా నిర్వహించారు. ముందుగా కలశస్థాపన, విఘ్నేశ్వర పూజ శ్రీ మహా గణపతికి ,శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మరియు శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారికి మహా రుద్రాభిషేకం, భస్మార్చన ,గణపతి ,నవగ్రహా ,సరస్వతి ,మేధా దక్షిణామూర్తి ,రుద్రహోమములు , గోపూజ నిర్వహించారు .సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ వాస్తవ్యులు ఆదిశ్రీ కూచిపూడి అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి శ్రీవల్లి పారంకుశం మరియు శ్రీ మీనాక్షి ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ జి వి మోహనరావు నాట్యాచార్యుల శిష్యులచే నృత్యకళార్చన నిర్వహించారు. మరియు నాట్య గురువులకు ఉత్తమ సాంస్కృతిక నాట్య సేవా పురస్కారము మరియు నాట్య కళాకారులకు ప్రశంసా పత్రాలు ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ సంధ్య దంపతులు అందజేశారు. జిడిగె రాజేశం విమల దంపతులు అన్నదానం కార్యక్రమం చేశారు. ప్రముఖ వైశ్య ప్రముఖులు గాదె ప్రవీణ్, శ్రీదేవి ,నూకల గణేశ్ అన్నపూర్ణ , పల్లికొండ రాజేందర్ తుకారాం గందే వార్ , శక్కరి గోవర్ధన్ పద్మ ,దంపతులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# మానవ హక్కులు - మన నిత్యజీవిత అవసరాలు !

## (10 డిసెంబర్ "అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం" సందర్భంగా)

మానవ హక్కులు అనగా జాతి, కుల, మత, లింగ, వయో సంబంధం లేకుండా అందరూ శాంతియుతంగా జీవించడానికి కల్పించే హక్కులుగా అర్థం చేసుకోవాలి. కనీస మానవ హక్కుల్లో స్వేచ్ఛగా జీవించడం, బానిసత్వం/హింస నుంచి స్వేచ్ఛ, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, విద్య సదుపాయాలు, గౌరవప్రద పని కల్పన, వివక్ష రహిత సమానత్వం, ఆరోగ్య పరిరక్షణ, స్వచ్ఛమైన పర్యావరణ సంరక్షణ, ఉండడానికి ఒక గృహం లాంటివి ప్రధానమైనవి. సరళంగా చెప్పడానికి ప్రతి ఒక్క పౌరుడికి అవసర కూడు, గూడు, గుడ్డ, గౌరవం లాంటివి ముఖ్యమైన మానవ హక్కులుగా పరిగణించాలి.

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం-2025 ఇతివృత్తం:

1948లో ఐరాక సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానం "యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్" ప్రకారం ప్రతి ఏట 10 డిసెంబర్‌న "అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం(ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. మానవ హక్కుల దినం-2025 ఇతివృత్తంగా "మన రోజువారీ అత్యవసరాలు (అవర్ ఎవ్రీడే ఎసెన్సియల్స్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం, అవగాహన చేస్తున్నారు. పౌర సమాజ సమగ్రాభివృద్ధికి మానవ హక్కుల పరిరక్షణ చర్యలతో ప్రపంచ శాంతి సౌభాగ్యాల స్థాపనకు తోడ్పడతాయి. అసమానతలను రూపుమాపడానికి మానవ హక్కులను గౌరవించడం మన కనీస ధర్మం. మానవ హక్కుల దినం కేంద్రంగా హక్కుల ఉల్లంఘనలను నివారించడం, సంరక్షణ, సకారాత్మక మార్పులను తీసుకురావడం జరగాలి. మానవ హక్కులను బలోపేతం చేయడం అంటే మరింత శాంతియుత సమాజ స్థాపనకు ఊపిరి పోయడమే అని తెలుసుకోవాలి.

మానవ హక్కులను గౌరవించడం అంటే ఉజ్వల భవిష్యత్తును కాంక్షించడమే:

పేదల శ్రమ దోపిడీ, బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా, ఆకలి చావులు, యుద్ధాల్లో పిల్లల దుర్వినియోగం, భౌతిక హింస, స్వేచ్ఛను హరించడం, మారణహోమాలు, బలహీనులను అణచివేయడం, లైంగిక వేధింపులు, మానవీయ చేయూత ఇవ్వకపోవడం, కనీస అవసరాల కొరత, వివక్ష పాలన, లింగ అసమానతలు, అకారణ అరెస్టులు, హత్యలు, మత ఘర్షణలు, గొంతు నొక్కడం, పని కల్పించకపోవడం, చట్టాల ఉల్లంఘనలు, మహిళలు/బాలికపై వేధింపులు, నిర్బంధించడం, వలసదారుల వేధింపులు లాంటి పలు అంశాలు మానవ హక్కుల హననంలోకి వస్తాయి. నేటి ప్రపంచం పలు సంక్షోభాల మయం అయిపోతోంది. యుద్ధాలు, సంఘర్షనలు, వాతావరణ ప్రతికూల మార్పులు, ఆర్థిక లింగ అసమానతలు రాజ్యమేలుతున్న వేళ మానవ హక్కులు అనాథలుగా బిత్తర పోవలసి వస్తున్నది. కనీస మానవ హక్కులకు సహితం విఘాతం కలుగుతున్నది. మానవ హక్కులు మానవాళిని ఏకం చేసే మహత్తర శక్తులుగా పని చేస్తాయి. మానవ హక్కుల పరిరక్షణతోనే ఆశావహ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది. హక్కుల దుర్వినియోగం, ఉల్లంఘనలు, అమానవీయ పోకడలతో నేటి సమాజం దుఃఖమయంగా, దయనీయంగా మారడం చూస్తూ చలించిపోతున్నాం.

మానవ హక్కులను కాపాడడం అంటే మనల్ని మనమే గౌరవించుకోవడం, మనల్ని మనం సంస్కరించుకోవడం అని అర్థం చేసుకోవాలి. సమ్మిళిత అభివృద్ధి సాధనకు అన్ని వర్గాల ప్రజల మానవ హక్కులను గౌరవించడం తప్పనిసరి. మానవ హక్కులతో వ్యక్తులు, కుటుంబాలు బలోపేతం కావడం, సమాజంలో శాంతి నెలకొనడం నిక్కంగా ఫలిస్తాయి.

-డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనది .

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య.

సంగారెడ్డి, డిసెంబర్ 09 (నేటి నిజం ప్రతినిధి ) ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని,పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులు సమర్థంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు.

మంగళవారం నాడు జోగిపేట ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ దశ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత నిర్వహించిన శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్, ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులకు సంబంధించి పలు సూచనలు చేసారు. పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి తావివ్వకూడదని చెప్పారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్‌ను జాగ్రత్తగా సరిచూసుకుని తీసుకోవాలన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు.




డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను ముందస్తుగా చక్కబెట్టుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి అనుమతించాలన్నారు.

ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను పీఓలు క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన ఏర్పరచు కోవాలని, పోలింగ్ విధుల సందర్భంగా అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలని కోరారు.

పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓలకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని చెప్పారు.

శిక్షణ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు,ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

అదే విధంగా రెండవ దశలో జరగనున్న ఎన్నికలకు సంబంధించిన అందోల్, పుల్కల్,చౌటకూర్, రాయికోడ్, వట్ పల్లి, రఘురానంగం. కోహిర్,మునిపల్లి, మొగడంపల్లి,జహీరాబాద్ మండలాల ప్రిసైడింగ్ అధికారులకు కూడా రెండవ విడత శిక్షణ కార్యక్రమం ఆయా మండల కేంద్రాలలో నిర్వహించారు..

# తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ..

### -తెలంగాణ స్ఫూర్తి తరతరాల పాటు వికసించాలి., జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి,

నాగర్ కర్నూల్ డిసెంబర్ 8:: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో ఈ రోజు తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహి ంచారు. వివిధ శాఖల అధికా రులు ఉద్యోగులు పాల్గొని జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు.

ఈ సందర్భంగా కలెక్టరేట్ లలో నూతనంగా నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లతో కలిసి జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రోహిత్ గోపిడి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం శుభ పరిణామం అన్నారు.తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌ రవం, సాంస్కృతిక వారసత్వానికి తెలంగాణ తల్లి విగ్రహం ప్రతీకగా నిలుస్తుందని, ప్రజలలో ఐక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధము గా తెలంగాణ తల్లి నిలుస్తుందని, భవిష్యత్ తరాలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలు, విలువలను చేరవేయడా నికి ఈ విగ్రహం ఉపయోగపడుతుందని తెలిపారు.

# పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

### -సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు

#### - జిల్లా కలెక్టర్ తో కలిసి 3వ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు




ఖమ్మం, డిసెంబర్ 09 (నేటినిజం ప్రతినిధి):జిల్లాలో జరిగే మొదటి దశ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ఆన్లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామా రావు మాట్లాడుతూ... జిల్లాలో మొదటి దశ పంచాయతీ ఎన్నికలు నిర్వహించు 192 గ్రామ పంచాయతీలకు, 1740 వార్డులకు 1582 బృందాలను ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేందుకు 20 శాతం సిబ్బందిని రిజర్వ్ లో ఉంచడం జరిగిందని తెలిపారు. 1899 పోలింగ్ అధికారులు, 2321 ఓపిఓ లను ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా మండలాల వారీగా పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బంది కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రం వద్ద ఒక రోజు ముందు నైట్ స్టే చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, సిపిఓ ఏ.శ్రీనివాస్, డివైఎస్ఓ టి.సునీల్ రెడ్డి, ఈ.డి.ఎం. దుర్గాప్రసాద్, అధికారులు, తదితరులున్నారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలన జరపాలి

### -మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్.

సంగారెడ్డి, డిసెంబర్ 09 (నేటి నిజం ప్రతినిధి )ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు మంగళవారం కలెక్టెట్ లోని గ్రీవెన్స్ హాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ విధులను గమనించాలని, పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు.




సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని,పిమ్మట పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకుఅనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, నిబద్ధతతో అంకితభావంతో పనిచేయాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు.అన్ని అంశాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు.

ఎన్నికల సాధారణ అబ్జర్వర్ కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనదని, మైక్రో అబ్జర్వర్స్

శిక్షణ తరగతుల్లో జడ్పీ సీఈవో ఇన్చార్జి డిపిఓ జానకి రెడ్డి,శిక్షణ తరగతుల నోడల్ అధికారి మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ , మాస్టర్ ట్రైనర్, మైక్రో అబ్జర్వర్లు, పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

### -ఏకగ్రీవ గ్రామ పంచాయితీ సభ్యులకు సన్మానం

### - మాజీ ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి

యాదాద్రి, డిసెంబర్ 8: యాదాద్రి భువనగిరి జిల్లాలోని రాజాపేట మండలం మల్లగూడెం గ్రామంలో పంచాయితీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ జన్నెపల్లి బాలరాజు రెడ్డి, ఉపసర్పంచ్ రెడ్డబోయిన కవితరాజు, వార్డు సభ్యులు నీల జహంగీర్, బోయిని నాగరాజు, గొడుగు కల్పన, నీల కనకమ్మలను ఈ రోజు యాదగిరిగుట్టలో మాజీ ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ డిసిసిబి మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి తమ నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధి కి కృషి చేసి, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. పారదర్శక పాలన, ప్రజా సమస్యలపరిష్కారంలో నిబద్ధతతో పని చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జన్నెపల్లి ప్రభాకర్ రెడ్డి, గొడుగు రాజు, రెడ్డబోయిన రాజు, నీల రాములు, గొడుగు కనకయ్య, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయ వైద్యంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండో సదస్సు... సన్నాహక కార్యక్రమాలను ప్రారంభించిన భారత్

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:డిసెంబర్ 17 నుంచి 19 వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించనున్న 'సంప్రదాయ వైద్యంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) 2వ అంతరాజతీయ సదస్సుకు ముందస్తుగా ఈ రోజు ఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో ఆయుష్ మంత్రిత్వ శాఖ పత్రికా సమావేశాన్ని నిర్వహించింది.

ఈ సందర్భంగా ఆయుష్ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర) శ్రీ ప్రతాపరావు జాదవ్ మాట్లాడుతూ 2023లో గుజరాత్‌లో జరిగిన మొదటి విడత కార్యక్రమం విజయవంతమైన తర్వాత ఈ రెండో విడత సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వడం గొప్ప గర్వకారణమని అన్నారు. దేశానికి ఉన్న 'సర్వే భవంతు సుఖినః, సర్వే సంతు నిరామయః' అనే లక్ష్యానికి అనుగుణంగా మానవాళి ఆరోగ్యం, ఆనందం, శ్రేయస్సు కోసం సంప్రదాయ వైద్యాన్ని ప్రధాన స్రవంతంలోకి తీసుకొచ్చేందుకు జరుగుతున్న సమష్టి అంతర్జాతీయ ప్రయత్నంలో ఈ సదస్సు మరో కీలక ముందడుగని ఆయన పేర్కొన్నారు.

ఈ ఏడాది సదస్సు ఇతివృత్తం 'సమతుల్యతను పునరుద్ధరించడం: ఆరోగ్యం, శ్రేయస్సుకు సంబంధించిన విజ్ఞానం, అభ్యాసం' అని తెలియజేసిన శ్రీ ప్రతాపరావు జాదవ్.. ఈ కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మంత్రులు, విధాన రూపకర్తలు, అంతర్జాతీయ ఆరోగ్య రంగానికి చెందిన మేధావులు, పరిశోధకులు, నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు, అభ్యాసకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో 100 ఎక్కువ దేశాలు భాగస్వామ్యం అవుతాయని పేర్కొన్నారు.

భారత్‌లో అత్యంత ప్రసిద్ధి చెందిన, శాస్త్రీయ అధ్యయనాలు జరిగిన ఔషధ మొక్కల్లో ఒకటైన అశ్వగంధకు సబంధించిన ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ సదస్సు సందర్భంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుందని మంత్రి ప్రకటించారు. సంప్రదాయ, సమకాలీన ఆరోగ్య ప్రక్రియల్లో అశ్వగంధకు ఉన్న ప్రాముఖ్యతను ఈ కార్యక్రమం తెలియజేయనుంది.

సంప్రదాయ వైద్యంలో భారత్‌కు ఉన్న ప్రపంచ నాయకత్వ స్థానాన్ని ప్రధానంగా ప్రస్తావించిన ఆయన.. ఆయుష్ వ్యవస్థలైన ఆయుర్వేదం, యోగా, ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ, సోవా-రిగ్పా, హోమియోపతిలు శతాబ్దాలుగా ప్రజలకు సేవలందిస్తున్నాయన్నారు. ప్రస్తుతం సంపూర్ణ ఆరోగ్యానికి విశ్వసనీయ పరిష్కారాలుగా ప్రపంచవ్యాప్తంగా ఇవి గుర్తింపుపొందాయని మంత్రి అన్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో భారత్ భాగస్వామ్యంతో డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ సంప్రదాయ వైద్య కేంద్రం (గ్లోబల్ ట్రెడిషనల్ మెడిసిన్ సెంటర్) ఏర్పాటు చేయటం దేశ సంప్రదాయ విజ్ఞాన వ్యవస్థలపై పెరుగుతున్న ప్రపంచ విశ్వాసాన్ని తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు.

సదస్సును నిర్వహించేందుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ, ప్రపంచ ఆరోగ్య సంస్థ చేస్తోన్న నిరంతర ప్రయత్నాలను శ్రీ ప్రతాపరావు జాదవ్ ప్రశంసించారు. సంప్రదాయ వైద్యంపై అవగాహనను పెంచటం, ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేయడంలో మీడియాకు కీలక పాత్ర ఉందని ఆయన అన్నారు.సదస్సు ముగింపు కార్యక్రమానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ హాజరయ్యే అవ కాశం ఉందని మంత్రి తెలిపారు. సదస్సులో జరిగే చర్చలు, భాగస్వామ్యాలు ఆరోగ్య సంరక్షణ విషయంలో మరింత సంపూర్ణ, సమగ్ర, సుస్థిర భవిష్యత్తును అందించే దిశగా ప్రపంచానికి మార్గనిర్దేశం చేస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

డబ్ల్యూహెచ్ఓ ఆగ్నేయాసియా ప్రాతీయ డైరెక్టర్ ఎమెరిటస్, సంప్రదాయ వైద్యం విషయంలో డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్‌కు సీనియర్ సలహాదారు డాక్టర్ పూనమ్ ఖేత్రపాల్ మాట్లాడుతూ.. ఆరోగ్యానికి సంబంధించిన సహకారాన్ని ముందుకు తీసుకెళ్లటంలో ఈ సదస్సు ఒక కీలక ఘట్టంగా నిలుస్తుందని ప్రముఖంగా చెప్పారు. 100 కంటే ఎక్కువ దేశాల భాగస్వామ్యంతో సంప్రదాయ, కాంప్లిమెంటరీ, ఇంటిగ్రేటివ్, దేశీయ వైద్యాలను జాతీయ ఆరోగ్య వ్యవస్థల్లో ఫలితాల ఆధారిత, సమాన, సుస్థిర ఏకీకరణ చేసే విధంగా ఒక దశాబ్ద కాలానికి సంబంధి ంచిన రోడ్ మ్యాప్‌ను ఈ సదస్సు రూపొందించనున్నట్లు తెలిపారు.

సంప్రదాయ వైద్యంపై ప్రపంచం ఆధారపడుతోందని ఆమె ప్రధానంగా చెప్పారు. పరిశోధన, ఆవిష్కరణ, నియంత్రణలను బలోపేతం చేయటం ద్వారా ఫలితాల్లో ఉన్న అంతరాలను తగ్గించాల్సిన తక్షణ అవసరం ఉందని అన్నారు.సదస్సులో భాగంగా 'అశ్వగంధ: సంప్రదాయ విజ్ఞానం నుంచి ప్రపంచ ప్రభావం వరకు ప్రముఖ ప్రపంచ నిపుణుల ఆలోచనలు' అనే శీర్షికతో 2025 డిసెంబర్ 17 నుంచి 19 వరకు ప్రత్యేక కార్యక్రమం జరగనుంది. ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో డబ్ల్యూహెచ్ఓ -జీటీఎంసీ (డబ్ల్యూహెచ్ఓ గ్లోబర్ ట్రెడిషనల్ మెడిసిన్ సెంటర్) ఈ సెషన్‌ను నిర్వహిస్తోంది. అశ్వగంధపై శాస్త్రీయ అవగాహనను మరింత పెంచేందుకు ప్రముఖ పరిశోధకులు, విధాన రూపకర్తలు, క్లినీషియన్లను ఈ కార్యక్రమం ఒక వేదికపైకి తీసుకొస్తుంది. సంప్రదాయ విజ్ఞానం నుంచి పొందిన విజ్ఞానాన్ని మిళితం చేస్తూ అశ్వగంధకు ఉన్న అడాప్టోజెనిక్, న్యూరో ప్రొటెక్టివ్, ఇమ్యునోమాడ్యులేటరీ లక్షణాలపై ఉన్న సమకాలీన ఫలితాలపై ఈ చర్చలు దృష్టి సారించనున్నాయి. సేఫ్టీ అంచనాలకు ప్రాధాన్యనిస్తూ ఫలితాల ఆధారిత ఉత్పత్తుల విషయంలో అంతర్జాతీయ ఆమోదాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఈ సెషన్ లక్ష్యంగా పెట్టుకుంది. ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా, పత్రికా సమాచార కార్యాలయం (పీఐబీ) ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ శ్రీ ధీరేంద్ర ఓజా, ఆయుష్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి అలార్మేల్మంగై డి, ఆయుష్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి మోనాలిసా దాష్, ఆయుష్ మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ సత్యజిత్ పాల్‌లతో పాటు ఆయుష్ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 2025 నవంబర్ 9-10న జరిగిన సమావేశంలో రాయబారులను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో భారత్-డబ్ల్యూహెచ్ఓ సహకారం, సదస్సుకు ఉన్న ప్రపంచ ప్రాముఖ్యత గురించి దౌత్యవేత్తలకు తెలియజేశారు.

# అమరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రం



నారాయణ పేట, న్యూఢిల్లీ, డిసెంబర్ 9: కేసీఆర్ దీక్ష అమరుల అగ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు(కు పునాది లాంటిది అని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణంలోని తన నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో కెసిఆర్ ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమాన్ని నడిపి ఆనాటి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచి రాష్ట్ర ప్రక్రియను ప్రారంభం చేస్తున్నాం అని ప్రకటింపజేసిన చరిత్ర కేసీఆర్ కి దక్కుతుందని ఆయన కొనియాడారు.

ఆరోజు ఎంతోమంది విద్యార్థులు అమరుల అయ్యారని వారి ప్రాణ త్యాగం ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పునాది రాయి అయిందని అన్నారు. రాష్ట్రం సాధించుకున్న తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు చేసుకొని పదేళ్లపాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమం పథకాలు చేపట్టి అభివృద్ధికి ఎంతో కృషి చేసిన చరిత్ర కేసీఆర్ కే దక్కుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఉన్నన్నిరోజులు కేసీఆర్ పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని దానిని చెడిపే సత్తా ఎవరికి లేదని అన్నారు. ఆ రోజు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విషయంలో దొంగ వైఖరి అవలంబించడం వలననే వందలాది మంది విద్యార్థులు ప్రాణాలుకోల్పోయే పరిస్థితి వచ్చిందని దానికి కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజలను నిలువుగా మోసం చేసిందని తెలిపారు. 6గ్యారెంటీలలో ఒకటి కూడా అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులకు తగినఈ విలేఖరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నర్సింహా గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, పట్టణ అధ్యక్షుడు చిన్న హన్మంతు, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ గౌడ్ నాయకులు అన్వర్ హుస్సేన్ , జగ్గలి రాములు, మొగిలప్ప ,జుట్ల శంకర్, శివారెడ్డి , సాగర్ ,కుమ్మరి రవి, మన న్, రాజు, ఎలిగండ్ల బాలప్ప ,వినోద్, అమ్రేష్ ,నేతాజీ రెడ్డి ,ఈశ్వర్ యాదవ్, నరసింహులునాయుడు, అప్పి గౌడు, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ప్రచారం

అమరావతి, డిసెంబర్ 8: పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఏకు మనోహర్‌కు మద్దతు పెంచేందుకు ఈ రోజు ఇంటింటి ప్రచారం చేపట్టారు. పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఉంగరం గుర్తుకు ఓటు వేసి మనోహర్‌ను ఘన విజయం సాధింపజేయాలని కోరారు.

పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో పరకాల నియోజకవర్గం ఎదిగిన అభివృద్ధి, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిచేసిన సేవలను ప్రజలు స్మరించు కోవాలన్నారు. గ్రామాభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థికి విజయం చేకూర్చాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తా

కరీంనగర్, డిసెంబర్ 9:జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం గోవింద పల్లె గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గోవింద పల్లె సర్పంచ్ అభ్యర్థి పురం శెట్టి రజిత సుధాకర్ తెలిపారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రజలను వర్తించారు గ్రామ సర్పంచ్ గా ఉంటే గ్రామాన్ని అభివృద్ధి చేస్తారని ప్రజలు ఆలోచించి గ్రామ అభివృద్ధికై తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను ఓటు అభ్యర్థించారు

# సుస్థిరమైన, సమగ్రమైన పర్యాటకాన్ని ప్రోత్సహించే పథకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: పర్యాటక ప్రాంతాలు, ఉత్పత్తులను అభివృద్ధి చేసే, ప్రోత్సహించే ప్రధాన బాధ్యత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు (ఎస్‌జీ) లేదా కేంద్ర పాలిత ప్రాంతాల పరిపాలనా వ్యవస్థ (యూటీఏ)ల పైనే ఉంటుంది. అయినప్పటికీ.. దేశంలో పర్యాటక మౌలిక వసతులను, అనుభవాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు లేదా యూటీ పరిపాలన వ్యవస్థలకు అవసరమైన ఆర్థిక సాయాన్ని వివిధ పథకాల ద్వారా పర్యాటక మంత్రిత్వ శాఖ అందిస్తుంది. ఎన్‌జీ/యుూటీఏలు పంపిన ప్రతిపాదనల ఆధారంగా.. సంబంధిత పథకం మార్గదర్శకాలు, ప్రభుత్వ సూచనలు, అందుబాటులో ఉన్న నిధుల ఆధారంగా మంత్రిత్వ శాఖ కేటాయింపులు చేస్తుంది.

స్వదేశ్ దర్శన్ పథకాన్ని పర్యాటక మంత్రిత్వ శాఖ సంస్కరించి స్వదేశ్ దర్శన్ 2.0గా అమలు చేస్తోంది. దీని ద్వారా అంతగా ప్రాచుర్యం లభించని పర్యాటక ప్రాంతాలు, సాంస్కృతిక, ఎకో-టూరిజం ప్రాంతాలతో సహా దేశంలో పర్యాటక వసతులను, అనుభవాలను మెరుగుపరచడంపై దృష్టి సారించి, సుస్థిరమైన, బాధ్యతాయుతమైన పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడవే లక్ష్యంగా నిర్దేశించుకుంది. పర్యాటక ఉత్పత్తులు, సామర్థ్య నిర్మాణం, డిజిటైజేషన్ సహా మౌలిక వసతులు, సాంకేతికత అభివృద్ధికి ఈ పథకం మార్గదర్శకాలు దోహదపడతాయి.

వీటికి అదనంగా, పర్యాటక అనుభవాన్ని మెరుగుపరిచేలా పర్యాటక ప్రాంతాలను సమగ్రాభివృద్ధి చేసే లక్ష్యంతో స్వదేశీ దర్శన్ పథకానికి అనుబంధంగా 'ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్మెంట్ (సీబీడీడీ)' పేరుతో ఉపపథకాన్ని మంత్రిత్వ శాఖ అమలు చేస్తోంది. దీని ద్వారా దేశంలో 36 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. పైన పేర్కొన్న కార్యక్రమాల ద్వారా మంజూరైన ఈ ప్రాజెక్టులు ఆ ప్రాంతాల్లో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధిని అందిస్తాయి.

ఎస్‌డీ 2.0, సీబీడీడీ ద్వారా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, యూటీ పరిపాలనా వ్యవస్థలు ఈ ప్రాజెక్టులను అమలు చేస్తాయి. మంజూరైన ప్రాజెక్టుల ప్రగతిపై పర్యాటక మంత్రిత్వ శాఖ క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తుంది. పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఎస్‌జీలు/యూటీఏలు, పర్యాటక మంత్రిత్వ శాఖ మధ్య సమన్వయానికి అవసరమైన నియమాలు కూడా ఈ పథకం సంస్థాగత విధానంలో ఉన్నాయి. స్వదేశ్ దర్శన్ పథకం ద్వారా 2025-26 ఏడాదికి మొత్తం బడ్జెట్ అంచనా రూ.1900 కోట్లు.

అలాగే, పర్యాటక సేవలు అందించే వారికి విద్య, శిక్షణ, సర్టిఫికేషన్ అందించడానికి 'కెపాసిటీ బిల్డింగ్ ఫర్ సర్వీస్ ప్రొవైడర్స్' (సీబీఎస్‌పీ) పథకాన్ని పర్యాటక మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. స్థానిక సమూహాలు, చేతివృత్తుల వారు, యువతకు ఉపాధిని అందించడమే దీని లక్ష్యం. ఈ పథకానికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.25 కోట్లను కేటాయించారు. శిక్షణను అందిస్తున్న సంస్థల్లో రాష్ట్ర హోటల్ మేనేజ్మెంట్ సంస్థలు కూడా ఉన్నాయి.

అంతగా ప్రాచుర్యం లభించని, సాంస్కృతిక, ఎకో-టూరిజం ప్రాంతాలతో సహా స్వదేశీ దర్శన్ 2.0, సీబీడీడీ ద్వారా ఆమోదించిన ప్రాజెక్టులు వివరాలను అనుబంధంలో జత చేశారు.

# భారత సుస్థిర పర్యాటక ప్రమాణాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ భారత సమగ్ర సుస్థిర పర్యాటక ప్రమాణాలను ప్రవేశపెట్టింది. ఇవి పర్యాటక రంగంలోని మూడు ప్రధాన విభాగాలైన టూర్ ఆపరేటర్లు, వసతి సదుపాయాలు, బ్యాక్ వాటర్స్, సరస్సులు, నదులకు వర్తిస్తాయి. ఈ ప్రమాణాలను పర్యాటక రంగంలోని భాగస్వాములు ఆమోదించారు. మంత్రిత్వ శాఖ ఆమోదించిన టూర్ ఆపరేటర్లు "సురక్షితమైన, గౌరవమైన పర్యాటకం, సుస్థిర పర్యాటకం" పై నిబద్ధత కలిగి ఉంటామనే ఓ ప్రతిజ్ఞపై సంతకం చేయాలి. దీని ద్వారా వారు పర్యావరణం, వారసత్వ పరిరక్షణకు అనుగుణ ంగా సుస్థిర పర్యాటక విధానాలను అమలు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత పర్యాటక వనరుల వినియోగం స్థానిక సమాజానికి లాభం చేకూర్చేలా, భవిష్యత్తులో కూడా సుస్థిరంగా ఉపయోగపడేలా చూడటం దీని ఉద్దేశం. ఇప్పటివరకు 2787 వసతి యూనిట్లు, 1633 పర్యాటక సేవా ప్రదాతలు పర్యాటక మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తింపు పొందారు.

సుస్థిర పర్యాటకం కోసం మంత్రిత్వ శాఖ రూపొందించిన జాతీయ వ్యూహాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనలకు అందజేసింది. ఈ వ్యూహానికి అనుగుణంగా పర్యాటకులు, పర్యాటక వ్యాపారాలు సుస్థిర పర్యాటక పద్ధతులను అవలంబించేలా ప్రోత్సహించడానికి ట్రావెల్ ఫర్ లైఫ్ (టీఎఫ్ఎల్) కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుస్థిర పర్యాటకం కోసం జాతీయ వ్యూహం ద్వారా ఎలాంటి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించలేదు.

పర్యాటక మంత్రిత్వ శాఖ పర్యావరణం, అటవీ,ఒ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ సంయుక్తంగా 2023-24లో 210 మందికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కార్యాక్రమం, పర్యావరణ్ నావిక్ సర్టిఫికేట్ పై 15 రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించాయి. సుల్తాన్‌పూర్ నేషనల్ పార్క్ (హర్యానా), యశ్వంత్ సాగర్ డ్యామ్, సిర్పూర్ సరస్సు ఇండోర్ (మధ్యప్రదేశ్), భితార్కనికా మడ అడవులు,చిలికా సరస్సు (ఒడిశా)వంటి అయిదు రామ్సర్ ప్రదేశాల్లో ఈ కార్యాక్రమాలను నిర్వహించింది.స్థానిక సాంస్కృతిక, సహజ వనరులను పరిరక్షించి, మెరుగుపరచడం, రామ్సర్ ప్రదేశాల్లో ప్రకృతి పర్యాటకాన్ని అభివృద్ధికి మద్దతివ్వడం ఈ రెండు మంత్రిత్వ శాఖల లక్ష్యం.

# ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించబోమ్.

**–జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**– జోగిపేట ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**–11 మంది వైద్యులకు కి షోకాజ్ నోటీసులు జారీ**

సంగారెడ్డి ,డిసెంబర్ 09 (నేటి నిజం ప్రతినిధి ) ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడితే సహించేది లేదని, నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించక తప్పదని జిల్లా కలెక్టర్ వి ప్రావీణ్య హెచ్చరిం చారు.

మంగళవారం జోగిపేట ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా ఆమె హాజరు రిజిస్టర్ ను పరిశీలించగా, పలువురు వైద్యులు విధులకు హాజరు కాకపోవడం పై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గైర్హాజరైన వైద్యులు ,సిబ్బంది వివరాలను, డిప్యూటేషన్‌పై ఉన్న సిబ్బంది వివరాలను కలెక్టర్ ఆరా తీసారు. విధులకు గైరుహాజరైన 11 మంది వైద్యులకు వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డి సి హెచ్ ఓ ను ఆదేశించారు.

ఓపి, డయాలసిస్, ఐసియు తో సహా అన్ని విభాగాలను ఆమె పరిశీలించారు.

రోగులకు అందిస్తున్న సేవలు, పరికరాల వినియోగం, శుభ్రత, మందుల లభ్యత వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు .ఆసుపత్రి లో చికిత్స పొందు తున్న కొంతమంది రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో పేద ,మధ్యతరగతి కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా మెరుగైన వైద్య చికిత్సలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలు అందిస్తున్నామన్నారు.

రోగులకు వైద్య సేవలు అందించడంలో వైద్యులు, వైద్య సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనదని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.

కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు, తహసీల్దార్ మధుకర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.






# స్వేచ్ఛ, త్యాగం, స్వచ్ఛత, అంకితభావం, ఉత్తేజం... అన్నింటికీ ప్రేరణగా నిలిచిన సర్వవ్యాప్త మంత్రం వందేమాతరం: ప్రధాని

న్యూఢిల్లీ, డిసెంబర్ 8:జాతీయ గేయం వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ రోజు లోకసభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగించారు. ఈ విశేష సందర్భంలో సమష్టి చర్చకు అంగీకరించిన గౌరవ సభ్యులందరికీ ప్రధానమంత్రి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యోద్యమానికి ఉత్తేజాన్నీ, ప్రేరణనూ అందించి.. త్యాగనిరతి – దృఢసంకల్పంతో కూడిన మార్గాన్ని నిర్దేశించిన 'వందేమాతరం' మంత్రాన్ని స్మరించుకుంటున్నామని, సభలో ఉన్న వారందరికీ ఇదో గొప్ప గౌరవమని ఆయన వ్యాఖ్యానించారు. వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తయిన ఈ చరిత్రాత్మక సందర్భం దేశానికి గర్వకారణమని శ్రీ మోదీ అన్నారు. ఈ వేళ అనేక చారిత్రక సంఘటనలు మన కళ్లెదుట కదలాడేలా నిలుపుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చ సభ అంకిత భావాన్ని చాటడమే కాకుండా, భావి తరాలు అవగాహన పెంచుకునే జ్ఞానసంపదగా నిలుస్తుందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. సభ్యులంతా ఈ చర్చను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

"చరిత్రలోని అనేక స్ఫూర్తిదాయకమైన ఘట్టాలు మరోసారి మన ఎదుట ఆవిష్కృతమవుతున్న సమయమిది" అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. ఇటీవలే భారత రాజ్యాంగ 75వ వార్షికోత్సవాన్ని సగర్వంగా నిర్వహించిన విషయాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా దేశం వారిని స్మరించుకుంటోందన్నారు. ఇటీవలే 350వ బలిదాన దినం రోజున గురు తేగ్ బహదూర్‌ను కూడా మనం స్మరించుకున్నామని ప్రధానమంత్రి గుర్తుచేశారు.

వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఆ గేయం ఐక్యతా శక్తిని సభ అనుభూతి చెందుతోందని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. వందేమాతరం 150 ఏళ్ల ప్రస్థానం అనేక మైలురాళ్లను దాటిందన్నారు. వందేమాతరం 50 ఏళ్లు పూర్తిచేసుకునే నాటికి దేశం ఇంకా వలస పాలనలోనే ఉండిపోయిందన్న శ్రీ మోదీ.. ఆ గేయానికి వందేళ్లు పూర్తయ్యే నాటికి ఎమర్జెన్సీ సంకెళ్లతో దేశంలో నిర్బంధం నెలకొన్నదని గుర్తుచేశారు. వందేమాతర శతాబ్ది ఉత్సవాల వేళ నాటి పాలకులు భారత రాజ్యాంగం గొంతు నొక్కారన్నారు. వందేమాతరానికి వందేళ్లు పూర్తయిన వేళ.. దేశం కోసమే జీవితాన్ని అంకితం చేసిన వారిని నాటి పాలకులు జైల్లో పెట్టారన్నారు. దేశ స్వాతంత్ర్యోద్యమానికి ఉత్తేజాన్నిచ్చిన ఆ గేయానికి వందేళ్లు పూర్తయిన సమయంలోనే.. దురదృష్టవశాత్తు దేశంలో ఓ చీకటి అధ్యాయం మొదలైందని, ప్రజాస్వామ్యం ఒడుదుడుకులకు లోనైందని ఆవేదన వ్యక్తం చేశారు.

"ఆ గొప్ప అధ్యాయాన్ని పునర్లిఖించేందుకు, ఆ ఘనకీర్తిని పునరుద్ధరించేందుకు.. వందేమాతర 150 ఏళ్ల వేడుక గొప్ప అవకాశాన్ని అందిస్తోంది. సభగానీ, దేశం గానీ ఈ సందర్భాన్ని వదులుకోకూడదు" అని శ్రీ మోదీ స్పష్టం చేశారు. 'వందేమాతరం' వల్లే 1947లో దేశం స్వాతంత్ర్యం సాధించిందని, ఉద్యమానికి చోదకంగా నిలిచిన భావోద్వేగాలు ఆ నినాదంలో ప్రతిధ్వనించాయని ఆయన వివరించారు.

150 ఏళ్ల వందేమాతరంపై తాను చర్చను ప్రారంభిస్తున్న వేళ.. అధికార, ప్రతిపక్షాలన్న తేడా ఉండబోదని ప్రధానమంత్రి చెప్పారు. స్వాతంత్ర్యోద్యమ నాయకులకు లక్ష్యాన్ని నిర్దేశించి ముందుకు నడిపిన 'వందేమాతరం' రుణాన్ని తీర్చుకునేందుకు ఈ చర్చలో పాల్గొనేవారందరికీ ఇది సరైన సమయమని వ్యాఖ్యానించారు. దాని ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించి, అందరికీ ఇప్పుడు సభలో భాగస్వాములయ్యే అవకాశం లభించిందన్నారు. ఇది పార్లమెంటు సభ్యులు, ప్రతినిధులందరూ వందేమాతరానికి రుణపడి ఉన్నామని అంగీకరించాల్సిన పవిత్ర సందర్భమన్నారు. ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమాలను ఏకం చేసి దేశం మొత్తం ఒకే గొంతుకగా స్వతంత్రం కోసం పోరాడే స్ఫూర్తిని వందేమాతరం ఇచ్చిందని, మరోసారి ఆ స్ఫూర్తి మనకు మార్గనిర్దేశం చేయాలని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. 150 ఏళ్ల వందేమాతర స్ఫూర్తితో ఉత్తేజాన్ని పొంది, స్వాతంత్ర్య సమర యోధుల కలలను సాకారం చేసుకునేలా అందరూ సమష్టిగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. స్వావలంబనతో కూడిన దేశ నిర్మాణంతోపాటు 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్పాన్ని పునరుద్ఘాటించేందుకు ఇది మంచి అవకాశమని ఆయన స్పష్టం చేశారు.

1875లో బంకించంద్ర చటర్జీ వందేమాతర ప్రస్థానాన్ని ప్రారంభించారని శ్రీ మోదీ అన్నారు. 1857 స్వాతంత్ర్య పోరాటానంతరం.. బ్రిటిష్ సామ్రాజ్యం అస్థిరంగా ఉండి, తీవ్ర ఒత్తిళ్లతో భారత్‌ను వంచనకు గురిచేస్తూ భారతీయులను బలవంతంగా లొంగదీసుకోవాలని చూస్తున్న సమయంలో ఈ గేయాన్ని రచించారని ఆయన వివరించారు. ఆ సమయంలో బ్రిటిష్ జాతీయ గీతం 'గాడ్ సేవ్ ది క్వీన్'ను దేశంలోని ప్రతి ఇంటికీ వ్యాప్తి చేసేలా కుట్ర పన్నారని ప్రధానమంత్రి చెప్పారు. అప్పుడే బంకిం దా ఒక సవాలు విసిరారని, ధీటుగా ప్రతిస్పందించారని శ్రీ మోదీ అన్నారు. ఆ ధిక్కరణ నుంచే 'వందేమాతరం' పుట్టిందని తెలిపారు. కొన్నేళ్ల తర్వాత 1882లో బంకించంద్ర 'ఆనందమఠ్' గ్రంథాన్ని రాసే సమయంలో ఈ గేయాన్ని అందులో చేర్చారని తెలిపారు.

వేల ఏళ్లుగా భారతదేశ నరనరాల్లో వేళ్లూనుకున్న భావాలను వందేమాతరం పునరుజ్జీవింపజేసిందన్న ప్రధానమంత్రి.. అదే భావోద్వేగం, అవే విలువలు, అదే సంస్కృతి, అదే సంప్రదాయాన్ని అద్భుతమైన పదాలతో, ఉన్నతమైన స్ఫూర్తితో వందేమాతరం ద్వారా దేశానికి రచయిత బహూకరించారని కొనియాడారు. వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛనో, లేదా బ్రిటిష్ వారిని తరిమేసి సొంత బాట వేసుకునే మంత్రమో మాత్రమే కాదని, వాటికి అతీతమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయని శ్రీ మోదీ అన్నారు. మన స్వాతంత్ర్య పోరాటం మాతృభూమి స్వేచ్ఛ కోసం, భరతమాత బంధ విముక్తి జరిగిన పవిత్ర పోరాటం కూడా అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. వందేమాతర నేపథ్యాన్ని, దాని విలువల స్రవంతిని మనం పరిశీలిస్తే.. వేదకాలం నుంచి పరంపరగా వస్తున్న సత్యం మనకు సాక్షాత్కరిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. వందేమాతరం అని మనం నినదించిన వేళ.. 'ఈ భూమి నా తల్లి, నేను ఆమె పుత్రుడిని' అన్న వేద ప్రకటన మనకు స్ఫురిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు.

లంకా వైభవాన్ని తృణప్రాయంగా వదిలేస్తూ, 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి' అని పలికిన శ్రీరామచంద్రుడి మాటల్లోనూ ఇదే భావన ప్రతిధ్వనించిందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఈ గొప్ప సంస్కృతీ సంప్రదాయానికి 'వందేమాతరం' ఆధునిక ప్రతిరూపమని వివరించారు.

బంకిం దా వందేమాతరాన్ని రచించిన సమయంలో అది సహజంగానే స్వాతంత్ర్యోద్యమ స్వరంగా మారిందని ప్రధాన మంత్రి అన్నారు. తూర్పు నుంచి పడమర వరకు, ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. వందేమాతరం ప్రతీ భారతీయుడి హృదయ స్పందనగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.

వేల ఏళ్ల సాంస్కృతిక వారసత్వాన్ని వందేమాతరం ప్రతిధ్వనిస్తుందని, స్వాతంత్ర్య స్ఫూర్తి ఆ గేయంలో ఉందని, స్వతంత్ర భారత లక్ష్యాన్ని కూడా అది నిర్దేశించిందని... కొన్ని రోజుల కిందట '150 ఏళ్ల వందేమాతరం' సందర్భంగా తాను చెప్పిన మాటలను శ్రీ మోదీ గుర్తు చేసుకున్నారు. బ్రిటిష్ కాలంలో భారతదేశాన్ని బలహీనమైనదిగా, అసమర్థమైనదిగా, భారతీయులను బద్ధకస్తులుగా, నిష్క్రియాపరులుగా చిత్రీకరించే ధోరణి పుట్టుకొచ్చిందనీ.. కొందరు విద్యావంతులు కూడా వలస పాలన ప్రభావం కారణంగా అదే రకమైన భాషను వినియోగించారని ఆయన అన్నారు. బంకిం దా ఈ న్యూనతా భావాన్ని తొలగించి, వందేమాతరం ద్వారా భారత శక్తి స్వరూపాన్ని ఆవిష్కరించారని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. భరతమాతను విజ్ఞానానికి, సంపదలకు అధిదేవతగానూ, శత్రువులపై ఆయుధాలు ఝళిపించే ఉగ్ర చండికగానూ బంకిం దా తన గేయంలో అభివర్ణించారని శ్రీ మోదీ అన్నారు.

బానిసత్వపు నైరాశ్యంలో ఉన్న భారతీయులకు ఈ మాటలు, భావాలు, ఈ స్ఫూర్తి ధైర్యాన్నిచ్చాయని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యోద్యమం ఓ భూభాగం కోసమో, కేవలం అధికార పీఠాన్ని చేజిక్కించుకోవడం కోసమో కాదనీ.. వలసవాద సంకెళ్లను తెంచుకుని గొప్ప సంప్రదాయాలు, వైభవోపేతమైన సంస్కృతిని, గర్వకారణమైన వేల ఏళ్ల చరిత్రను పునరుజ్జీవింపజేసుకోవడం కోసమనీ లక్షలాది భారతీయులు వందేమాతర గేయం ద్వారా గ్రహించారని ప్రధానమంత్రి వివరించారు.

జనసామాన్యంలో వందేమాతరానికి ఉన్న విశేష ఆదరణ సుదీర్ఘ స్వాతంత్ర్యోద్యమ గాథగా వెల్లడైందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. సింధు, సరస్వతి, కావేరి, గోదావరి, గంగ, యమునా.. ఏ నదిని తీసుకున్నా సాంస్కృతిక వాహిని అందులో భాగంగా ఉంటుందని, అభివృద్ధి విశేషాలూ, మానవ జీవనంపై ప్రభావమూ అందులో ఉంటాయని వ్యాఖ్యానించారు. అదేవిధంగా స్వాతంత్ర్య పోరాటంలోని ప్రతి దశా వందేమాతరం స్ఫూర్తితో ముందుకు సాగిందని, దాని లక్ష్యాలు ఆ భావనను పెంపొందించాయని శ్రీ మోదీ చెప్పారు. మొత్తం స్వతంత్ర ప్రస్థానమూ వందేమాతర ఉద్వేగాలతో ముడిపడి ఉన్న ఇలాంటి కవితాత్మక వ్యక్తీకరణ.. బహుశా ప్రపంచంలో మరెక్కడా కనిపించకపోవచ్చని వ్యాఖ్యానించారు.

భారతదేశంలో ఎక్కువ కాలం ఉండడం, తమ కలలు నెరవేర్చుకోవడం కష్టమని 1857 తర్వాత బ్రిటిష్ వారికి తెలిసొచ్చిందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. భారతదేశాన్ని విభజించకపోతే, ప్రజలు తమలో తాము కలహించుకునేలా చేయకపోతే, ఇక్కడ పాలించడం అసాధ్యమని వారు భావించారన్నారు. బ్రిటిష్ వారు బెంగాలును ప్రయోగ శాలగా మార్చి, విభజించి పాలించే మార్గాన్ని ఎంచుకున్నారన్నారు. ఆ సమయంలో బెంగాల్ మేధో శక్తి దేశానికి దిశానిర్దేశం చేస్తూ బలాన్నీ, స్ఫూర్తినీ ఇచ్చిందని, దేశ సమష్టి శక్తికి కేంద్ర బిందువుగా నిలిచిందని వారికి తెలుసు కాబట్టే అక్కడి నుంచి ఈ ప్రయోగాలను మొదలుపెట్టారన్నారు. బెంగాల్ విభజన జరిగితే దేశం కూడా విచ్ఛిన్నమవుతుందని, తమ పాలనను కొనసాగించుకోవచ్చని బ్రిటిష్ వారు విశ్వసించారనీ.. అందుకే వారు మొదట బెంగాల్‌ను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించారని ప్రధానమంత్రి చెప్పారు. 1905లో బ్రిటిష్ వారు బెంగాల్‌ను విభజించే దుస్సాహసానికి పాల్పడిన వేళ.. వందేమాతరమే అడ్డుగోడలా నిలిచిందని ఆయన గుర్తు చేసుకున్నారు. బెంగాల్ ఐక్యత కోసం వందేమాతరం ప్రతి వీధిలో ప్రతిధ్వనించిందని, ప్రజలను ఉత్తేజపరిచే నినాదంగా మారిందని అన్నారు. బెంగాల్ విభజనతో బ్రిటిష్ వారు భారత్‌ను బలహీనపరిచేందుకు విభజన బీజాలను నాటేందుకు ప్రయత్నించారని ప్రధానమంత్రి చెప్పారు. కానీ, వందేమాతర నినాదం ఒకే గొంతుకగా, ఐక్యతా సూత్రంగా మారి.. బ్రిటిష్ వారిని సవాలు చేసిందనీ, దేశ శక్తికి పునాదిగా నిలిచిందని వివరించారు.

బెంగాల్ విభజన జరిగినప్పటికీ.. అదొక భారీ స్వదేశీ ఉద్యమానికి దారితీసిందని, ఆ సమయంలో వందేమాతరం ప్రతిచోటా ప్రతిధ్వనించిందని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. బంకిమ్ చంద్ర ఛటర్జీ సృష్టించిన ఆ భావోద్వేగాల శక్తిని బ్రిటీష్ వారు గ్రహించారని చెప్పారు. ఆయన పాట బ్రిటిష్ వారి పునాదులను కదిలించడంతో వందేమాతరంపై చట్టపరమైన నిషేధాలు విధించేలా చేసిందని అన్నారు. వందేమాతరం ఆలపిస్తే శిక్ష, ముద్రించినా శిక్ష, ఆ మాట పలికినా కూడా కఠిన చట్టాల ప్రకారం శిక్ష విధించారని ప్రధానమంత్రి గుర్తుచేశారు. స్వాతంత్ర్య పోరాటానికి వందలాది మంది మహిళలు నాయకత్వం వహించి సహకరించారని ఆయన పేర్కొన్నారు. వందేమాతరం పాడినందుకు అత్యంత దారుణాలు జరిగిన బారిసాల్ ఉదాహరణను ఆయన ప్రస్తావించారు. వందేమాతరం గౌరవాన్ని కాపాడటానికి బారిసాల్‌లో తల్లులు, సోదరీలు, పిల్లలు ముందుకు వచ్చారని చెప్పారు. ధైర్యవంతురాలైన సరోజిని ఘోష్ గురించి శ్రీ మోదీ ప్రస్తావించారు. వందేమాతరంపై నిషేధం ఎత్తివేసే వరకు ఆమె తన గాజులు తీసివేసి, మళ్లీ ధరించనని ప్రకటించారని, ఆ కాలంలో ఆ ప్రతిజ్ఞకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. పిల్లలు కూడా వెనుకబడలేదని, చిన్న వయస్సులోనే కొరడా దెబ్బలు తిని, జైలు పాలైనప్పటికీ, బ్రిటీష్ వారిని ధిక్కరించి ఉదయం ఊరేగింపుల్లో వందేమాతరం జపిస్తూ కవాతు కొనసాగించారని తెలిపారు. బెంగాల్ వీధుల్లో "ప్రియమైన తల్లీ, నీకు సేవ చేస్తూ వందేమాతరం జపిస్తూ, ప్రాణం పోయినా, ఆ జీవితం ధన్యమైంది" అనే అర్థం వచ్చే ఒక బెంగాలీ పాట ప్రతిధ్వనించిందని, అది పిల్లల గొంతుగా మారి దేశానికి ధైర్యాన్ని ఇచ్చిందని ప్రధాని చెప్పారు.

1905లో హరిత్‌పూర్ గ్రామంలో వందేమాతరం పాడుతున్న చిన్న పిల్లలను దారుణంగా కొరడాలతో చావబాదిన సంఘటనను శ్రీ మోదీ గుర్తు చేసుకున్నారు. 1906లో నాగ్‌పూర్‌లోని నీల్ సిటీ హైస్కూల్ పిల్లలు వందేమాతరాన్ని ఏకధాటిగా జపించి ఇబ్బందులను ఎదుర్కొన్నారని, వారి బలం ద్వారా ఆ మంత్రం శక్తిని నిరూపించారని చెప్పారు. ధైర్యవంతులైన దేశమాత ముద్దుబిడ్డలు తమ చివరి శ్వాసలోనూ వందేమాతరం ఆలపిస్తూ నిర్భయంగా ఉరికొయ్య ఎక్కారని ప్రాధానమంత్రి ప్రస్తావించారు. వారిలో ఖుదీరామ్ బోస్, మదన్ లాల్ ధింగ్రా, రామ్ ప్రసాద్ బిస్మిల్, అష్ఫాకుల్లా ఖాన్, రోషన్ సింగ్, రాజేంద్రనాథ్ లాహిరి, రామకృష్ణ బిశ్వాస్ వంటి లెక్కలేనంత మంది ఉన్నారని అన్నారు. ఈ త్యాగాలు వేర్వేరు జైళ్లలో, వేర్వేరు ప్రాంతాలలో, వేర్వేరు ముఖాలు, భాషలతో జరిగినప్పటికీ, మంత్రం మాత్రం ఒకటేనని, అదే వందేమా తరరమని, ఇది ఒక గొప్ప భారతదేశానికి ప్రతీక అనీ ఆయన పేర్కొన్నారు. బ్రిటీష్ వారిని సవాలు చేసిన యువ విప్లవకా రుల చిట్టగాంగ్ తిరుగుబాటును ప్రధానమంత్రి గుర్తు చేసుకు న్నారు. హరగోపాల్ బాల్, పులిన్ బికాష్ ఘోష్, త్రిపుర్ సేన్ వంటి పేర్లు చరిత్రలో వెలుగొందా యన్నారు. 1934 లో మాస్టర్ సూర్య సేన్‌ను ఉరితీసినప్పుడు ఆయన తన సహచరులకు ఒక లేఖ రాశారని, అందులో వందే మాతరం అనే ఒక్క మాట మాత్ర మే ప్రతిధ్వనించిందని ఆయన పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ముగిసిన ఉద్భవ్-2025: జాతీయ స్థాయిలో మెరిసిన గిరిజన ప్రతిభ, పతకాల పట్టికలో అగ్రస్థానంలో తెలంగాణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలో గిరిజన విద్యార్థుల కోసం జాతీయ విద్యా సొసైటీ (ఎన్‌ఈఎస్‌టీఎస్) నిర్వహించిన ఆరో జాతీయ ఈఎంఆర్ఎస్ సాంస్కృతిక, సాహిత్య, కళా ఉత్సవం - ఉద్భవ్ 2025 ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, వడ్డేశ్వరంలో ఉన్న కేఎల్ విశ్వవిద్యాలయంలో ముగిసింది. ఈ కార్యక్రమాన్ని ఎన్‌ఈఎస్‌టీఎస్ నిర్వహించగా, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ (ఏపీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ - గురుకులం) ఆతిథ్యమిచ్చింది. కేఎల్ విశ్వవిద్యాలయం అందించిన సంస్థాగత సహకారంతో 2025 డిసెంబర్ 3 నుంచి 5 వరకు ఈ కార్యక్రమం జరిగింది.

ముగింపు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి జీ సంధ్యారాణి, సామాజిక సంక్షేమం, దివ్యాంగులు, వయో వృద్ధుల సంక్షేమం, సచివాలయం, గ్రామ వాలంటీర్ శాఖ మంత్రి డాక్టర్ డీఎస్ స్వామి, పర్యాటకం, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖలతో పాటు గుంటూరు జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న శ్రీ కందుల దుర్గేశ్, ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం విభాగం కార్యదర్శి శ్రీ ఎంఎం నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరి హాజరు ఈ కార్యక్రమ గౌరవాన్ని పెంచింది. ఈ పోటీల్లో పాల్గొన్న వారికి స్ఫూర్తినిచ్చింది.

ఉత్తమ ప్రదర్శన చేసిన గిరిజన విద్యార్థులను అతిథులు అభినందించారు. గిరిజన విద్య, సంస్కృతీ పరిరక్షణ, సాధికారతను బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనబరుస్తున్న అంకితభావాన్ని స్పష్టం చేశారు. సుసంపన్నమైన భారత గిరిజన వారసత్వాన్ని ప్రదర్శించడమే కాకుండా.. గిరిజన యువతలో ఆత్మవిశ్వానం, నాయకత్వ లక్షణాలు, జాతీయ స్థాయి గుర్తింపును పెంపొందించడంలో ఉద్భవ్ లాంటి వేదికలు ఉత్ప్రేరకంగా పని చేస్తాయన్నారు.

ఎన్‌ఈఎస్‌టీఎస్ కమిషనర్ శ్రీ అజిత్ కుమార్ శ్రీవాస్తవ (ఐఆర్ఏఎస్), ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమ విభాగం కార్యదర్శి శ్రీ ఎంఎం నాయక్ (ఐఏఎస్) మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎన్‌ఈఎస్‌టీఎస్, ఏపీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ అధికారులతో పాటు తన బృందం అందించిన తోడ్పాటుతో ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఏపీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ (గురుకులం) కార్యదర్శి శ్రీమతి ఎమ్ గౌతమి (ఐఏఎస్) ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వారి సమన్వయంతో అన్ని కార్యక్రమాలు సజావుగా పూర్తయ్యాయి.

ఈ ఉత్సవంలో 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన మొత్తం 1,558 విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో 524 మంది బాలురు, 1,024 మంది బాలికలు ఉన్నారు. అలాగే 45 మంది బృంద నాయకులు 178 మంది ఎస్కార్టులు, 22 మంది కంటింజెంట్ మేనేజర్లు, 22 మంది లైసన్ అధికారులు, 10 మంది అధికారులు, 19 మంది ఎన్‌ఈఎస్‌టీఎస్ అధికారులు, 137 మంది సబ్ కమిటీ సభ్యులు, 48 మంది జ్యూరీ సభ్యులు, 60 మంది రాష్ట్ర, ఏపీటీడబ్ల్యూఆర్ఈఐఎన్ అధికారులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ ఉత్సవంలో భారత గిరిజన తెగల గొప్పతనాన్ని, వైవిధ్యాన్ని చాటి చెప్పేలా 49 సాంస్కృతిక, సాహిత్య, సృజనాత్మక, కళా ప్రదర్శన పోటీలు జరిగాయి. ఈ పోటీల తొలి రోజు 18 విభాగాల్లోనూ. రెండో రోజు 22 విభాగాల్లో, మూడో రోజు 9 విభాగాల్లో పోటీలు జరిగాయి. ప్రతి ప్రదర్శన ఉత్తమ ప్రతిభను, సాంస్కృతిక అవగాహనను, కళాత్మక అభినయాన్ని చాటి చెప్పింది.

వివిధ కేటగిరీల్లో విజేతల ఫలితాలను ముగింపు ఉత్సవంలో ప్రకటించారు. పతకాల పట్టికలో తెలంగాణ అగ్రస్థానంలో నిలవగా.. తదుపరి స్థానాల్లో జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ ఉన్నాయి. మొత్తం 105 ప్రథమ బహుమతులు, 105 ద్వితీయ బహుమతులు, 105 తృతీయ బహుమతులతో పాటు ఓవరాల్ స్టేట్ ఛాంపియన్‌షిప్‌ను అందించారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ వారి అంకిత భావాన్ని గుర్తిస్తూ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందించారు.

ఉద్భవ్ 2025లో గుర్తించిన 12 విభాగాల్లో విజేతలు పుణెలోని యశదాలో నిర్వహించే జాతీయ కళా ఉత్సవ్‌లో ఈఎంఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. ఇక్కడ దేశం నలుమూలల నుంచి వచ్చే బృందాలు పాల్గొంటాయి. గిరిజన హస్తకళలు, విజువల్ ఆర్ట్స్, సంప్రదాయ ప్రదర్శనలు, దేశీయ సృజనాత్మక వ్యక్తీకరణలు ఈ కార్యక్రమానికి శోభను తీసుకొచ్చాయి. ఇవి గిరిజన తెగలు పరిరక్షిస్తున్న సాంస్కృతిక సంపదను, కళా సంప్రదాయాలను ప్రదర్శించాయి.

గిరిజన విద్యార్థులకు జాతీయ స్థాయి వేదికను అందించి విశ్వాసాన్ని పెంపొందించి, వారి సాంస్కృతిక గుర్తింపును ప్రదర్శించే వీలు కల్పించడం ద్వారా సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే ప్రధానమంత్రి దార్శనికతను ఉద్భవ్-2025 బలోపేతం చేస్తుంది. అలాగే అభివృద్ధి అంతరాలను పూరించడంలో, విద్యా, సాంస్కృతిక సామర్థ్యాలను బలోపేతం చేయడంలో, గిరిజన య యువతలో నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించడంలో ఈఎంఆర్ఎస్‌లు పోషిస్తున్న పాత్రను ఈ ఉత్సవం తెలియజేస్తుంది.

దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన యువతకు సమగ్ర విద్య, సాంస్కృతిక సాధికారత, సృజనాత్మక అవకాశాను అందించేలా తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ.. ఎన్‌ఈఎస్‌టీఎస్ ఆరో సంచిక విజయవంతంగా ముగిసింది. స్థానిక ప్రతిభను గుర్తించడానికి, సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు అవసరమైన వేదికలను అందించడానికి ఈ సంస్థ అంకితమై ఉంది.

## బోధన్ బల్దియాలో చెత్త సేకరణకు కొత్త ఆటోలు..

బోధన్, డిసెంబర్ 9: బోధన్ మున్సిపాలిటీలో చెత్త సేకరణ కోసం పది నూతన ఆటోలను కొనుగోలు చేశారు. 38వార్డు లలో చెత్త సేకరణకు 28ఆటోలు వినియోగిస్తున్నారు. ప్రతి రోజు 28నుంచి 34 టన్నుల చెత్త వస్తుంది. వీటి సేకరణకు వినియోగించే వాహనాలలో ప్రస్తుతం 8ఆటోలు చెడిపోయాయి.

ప్రస్తుతం 12ఆటోలు మాత్రమే చెత్త సేకరణకు వినియోగిస్తున్నారు. వాహనాలు తగినన్ని లేకపోవడంతో ఉదయం, సాయంత్రం రెండు సార్లు చెత్త సేకరిస్తున్నారు.వాటి స్థానం లో కొత్త ఆటోలను కొనుగోలు చేశారు. ఎన్నికల కోడ్ అనంతంఇ వీటిని ప్రారంభినీచడానికి మునిసిపల్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో బెదిరింపులా..!

యాదాద్రి డిసెంబర్ 9: పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని అవమానిస్తూ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తుందని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం బాహుపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ దౌర్జన్యాలు పెరిగిపోయాయని, అరాచకమే రాజ్యమేలుతోందని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయబోతున్నారని గ్రహించిన అధికార పార్టీ, బీఆర్ఎస్ అభ్యర్థులను భయపెట్టి జైలు పంపిస్తామని, కోర్టుల చుట్టూ తిప్పేస్తామని బెదిరిస్తోందని అన్నారు.

బాహుపేట గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి కవిడే మహేందర్‌పై గత వారం రోజులుగా పార్టీ మారమని ఒత్తిడి తెస్తున్నారని, ఆయన వెనక ఇద్దరు పోలీసులను పెట్టి భయపెడుతున్నారని తెలిపారు. సర్చ్ వారెంట్ లేకుండా ఇంట్లోకి చొరబడి మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఘటనలను కూడా ఆగ్రహంగా ప్రస్తావించారు.

అధికార పార్టీ సూచనలు మేరకు పోలీసులు వ్యవహరించుతుంటే, ఎన్నికల సంఘం వద్ద అధికారికంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలు, పోలీసులు కలిసి అభ్యర్థులను వేధిస్తున్నారని, వారందరిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులను కోరారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ అహంకారంతో పాలన సాగిస్తోందని, ఏ తప్పు జరిగినా కలెక్టర్‌తో పాటు కాంగ్రెస్‌దే బాధ్యత అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ బలం రెట్టింపు స్థాయిలో పెరిగిందని, ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఇలాంటి చర్యలకు దిగుతుందని పేర్కొ న్నారు.

# నేటి నుంచి "టెట్" పరీక్షలు

## -పల్నాడు జిల్లాలో ఐదు పరీక్షా కేంద్రాల ఏర్పాటు



నరసరావుపేట, డిసెంబర్ 8: జిల్లాలోని 5 పరీక్షా కేంద్రాల్లో ఈనెల 10 నుంచి 21వ తేదీ వరకు ఏపీ టెట్ పరీక్షలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి మురళిఆదేశించారు. కలెక్టరేట్‌లో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్షల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించాల్సి ఉందన్నారు. పరీక్షలనిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమలులో ఉండేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేరుకునే విధంగా కావాల్సినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలను సజావుగా నిర్వహించుటకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్క్వాడుగా నియమించబడిన శాఖాపరమైన అధికారులు పరీక్షా కేంద్రాలను తరచూ తనిఖీ చేసి పరీక్షలు సజావుగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా అంతర్జాలం, విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లాలో పరీక్ష కేంద్రాలు ఇవే?!!

నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజ్, కొటప్పకొండ రోడ్, ఎల్లమంద, నరసరావుపేట.

ఏ. ఎం. రెడ్డి మెమోరియల్ ఇంజినీరింగ్ ఉ టెక్నాలజీ కాలేజ్ వినుకొండ రోడ్, పెట్లూరివారిపాలెం, నరసరావుపేట మండలం.

మామ్ మహిళా ఇంజినీరింగ్ కాలేజ్ , కేసానుపల్లి, నరసరావుపేట మండలం.

నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజ్ ఆటోనమస్ బ్లాక్-4, కొటప్పకొండ రోడ్, ఎల్లమంద- నరసరావుపేట మండలం.

తిరుమల ఇంజినీరింగ్ కాలేజ్, జొన్నలగడ్డ గ్రామం, నరసరావుపేట మండలం.

# ముగిసిన పంచాయతీ ఎన్నికల ప్రచారం



హైదరాబాద్, డిసెంబర్ 9:డిసెంబర్ 8: రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రచారం ఈ రోజు సాయంత్రం ముగిసింది. ఒక్కసారిగా పల్లెలో ప్రచారం ముగియడంతో నిశ్శబ్ద వాతావరణం చోటు చేసుకుంది. ఇంటింటా ప్రచారాలు ఆగిపోవడంతో పల్లెల్లో సందడి తగ్గిపోయింది. వినూత్న ప్రచారాలు, వ్యక్తిగత హామీలు, పార్టీపరంగా హామీలు కురిపించే ప్రచారాలకు ఫుల్‌స్టాప్ పడింది. ఓటర్లను ఆకర్షించుకోవడానికి ప్రచారాలు హోరెత్తించారు. సర్పంచ్‌లు తమకు మద్దతు ఇచ్చే పార్టీ నాయకులను ప్రచారంలోకి దించారు. ఉదయం ఏడు గంటల నుంచే ప్రతి గ్రామంలో ప్రచారాలు సందడి కనిపించేది. ప్రస్తుతం ఆ ప్రచారాలకు తెరపడింది.

మొదటి విడతలో 3,836 పంచాయతీలకు ఎన్నికలు..

రాష్ట్రంలో తొలి దశలో 4,236 పంచాయతీలకు నోటిఫికేషన్‌ను ఎన్నికల కమిషనర్ జారీ చేశారు. ఇందులో ఐదు పంచాయతీలకు వివిధ కారాణాలతో నామినేషన్లు దాఖలు కాలేదు. 395 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,836 పంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. సర్పంచ్ పదవులకు 13,127 మంది, వార్డు సభ్యులకు 37,440 మంది పోటీలో ఉన్నారు. 149 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 9,331 వార్డులు(9,331 లిజీతీటబ) ఏకగ్రీవమయ్యాయి. సర్పంచి పదవులకు నామినేషన్లు దాఖలు కాని వాటిలో మంచిర్యాల జిల్లాలో మూడు, ఆసిఫా బాద్, నిర్మల్ జిల్లాలో ఒక్కో పంచాయతీ ఉన్నాయి. వార్డున సభ్యుల పదవులకు నామినేషన్లు దాఖలు కాని వార్డులు అత్యధికంగా ఆసిఫాబాద్‌లో 41, మంచిర్యాలలో 34 ఉన్నాయి.

వ్యక్తిగత హామీలు..

రాష్ట్రంలో అనేక పంచాయతీల్లో ప్రచారాల్లో సర్పంచ్ అభ్యర్థులు వ్యక్తిగత హామీలు కూడా ఇచ్చారు. కొందరు బాండ్ పేపరు మీద హామీలు ఇస్తూ ఓటర్లకు చూపించారు. కొందరు అభ్యర్థులు అక్రమ ఆస్తులు సంపాదిస్తే జప్తు చేసుకోవచ్చునని బాండ్ పేపరు మీద రాసి గ్రామ పెద్దలకు అందజేశారు. ఆడ పిల్ల పుడితే రెండు వేలు ఒకరు, ఐదు వేలు ఒకరు డిపాజిట్ చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. బంధువులు వచ్చే వరకూ మృత దేహాలు ఉంచడానికి ఫ్రీజు శవ పేటికలు కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ మద్దతు దారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామానికి అధికంగా వచ్చేలా కూడా హామీలు ఇస్తున్నారు.

ప్రచారాలు ముగిసిన వెంటనే ఈ రోజు రాత్రి నుంచి ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తారని పల్లెల్లో చర్చలు బాగా జరుగుతున్నాయి. ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తారని, యువతకు విందుల పేరుతో మద్యం పోస్తారని గ్రామీణ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. కొందరు అభ్యర్థులు సర్పంచ్ పదవి దక్కించుకోవడం కోసం ఎంతైనా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉంటారని సమాచారం. బలమైన అభ్యర్థులు ఉన్న చోట వివాదాలు కూడా చోటు చేసుకునే అవకాశం లేకపోలేదని పోలీసులు భావిస్తూ నిఘా వేస్తున్నారు. కొందరు అభ్యర్థులు సర్పంచ్ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు.

వలస ఓటర్లపై అభ్యర్థులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఉపాధి నిమిత్తం హైదరాబాద్, వరంగల్ నగరంతోపాటు ముంబయి లాంటి ప్రదేశాలకు వెళ్లిన వారిని రప్పించడంలో అభ్యర్థులు ప్రయత్నాలు ప్రారంభించారు. వారు ఎక్కడ ఉన్నారో అక్కడకు వెళ్లి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి పోలింగ్‌రోజు తీసుకు రావాడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరి వాహన ఖర్చులతోపాటు రెండు మూడు రోజులు కూలి పోతుంది కాబట్టి వారి ఎంతో కొంత ముట్టజెప్పడానికి ప్రత్యేక వ్యక్తులను ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్యేను కించపరిస్తే సహించం

## -గోపిరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన బీసీ సంక్షేమ సంఘం



నరసరావుపేట, డిసెంబర్ 9:రాజకీయ కోణంలో ఎలాంటి విమర్శలు చేసుకున్నా తప్పు లేదని, అయితే బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శృతిమించి కించపరిచే వ్యాఖ్యలను చేస్తే సహించేది లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాసరావు పరోక్షంగా హెచ్చరించారు. సంఘం కార్యాలయంలో ఈ రోజు ఆయన మాట్లాడారు.మహిళలను కూడా కించపరిచే విధంగా సామెతలను గోపిరెడ్డి ఉటంకించటం సబబుగా లేదన్నారు. రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కోవటం, ప్రజా సమస్యల కోసం పోరాడి ప్రజల పక్షాన నిలబడటం తప్పు కాదని, వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడవద్దని మాత్రమే సూచిస్తున్నామన్నారు. లింగంగుంట్ల భూముల వ్యవహారంలో ఎమ్మెల్యే అరవింద బాబు రూ.5 కోట్లు డిమాండ్ చేశారని, చేసే ఆరోపణకు ఏదైనా ప్రాతిపదిక గాని, లేదా సాక్ష్యం గానీ ఉండి మాట్లాడితే బాగుంటుందని శ్రీనివాసరావు అన్నారు. ఈ సమావేశం లో పలువురు బిసి నాయకులు పాల్గొన్నారు.

## బొల్లట్‌పల్లి సర్పంచ్ ఏకగ్రీవం

వరంగల్, డిసెంబర్ 9నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలం బొల్లట్‌పల్లి గ్రామ పంచాయతీలో స్థానిక ప్రజలు ఏకస్వరం పలకడంతో కొత్త ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యారు. సర్పంచ్ పదవికి నేనావత్ పార్వతి గోపాల్ నాయక్ ఏకగ్రీవంగా ఎంపిక కావడం గ్రామంలో ఆనందాన్ని రేకెత్తించింది. గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువత ప్రతినిధులు పార్వతిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ఉప సర్పంచ్‌గా దయాల చిన్న లింగమయ్య ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. వార్డు సభ్యులుగా ఎన్నికైన సభ్యులు కూడా తమ గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని హామీ ఇచ్చారు.

# విదేశీ పర్యాటకులకు భద్రత

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:పర్యాటకుల భద్రత, సురక్ష ప్రధానంగా రాష్ట్ర పరిధిలోని అంశం. ఏమైనా, ఈ విషయాన్ని పర్యాటక మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర పాలిత ప్రాంతాల పాలన యంత్రాంగాల దృష్టికి నిరంతరంగా తీసుకుపోతోంది. క్షేత్ర స్థాయిలో పర్యాటకుల సురక్ష యంత్రాంగాన్ని పటిష్ఠవంచడానికంటూ ప్రత్యేకంగా టూరిస్ట్ పోలీసు విభాగాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఇలా చేస్తోంది. పర్యాటక శాఖ చేస్తున్న ప్రయత్నాలతో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు టూరిస్టు పోలీసులను రంగంలోకి దింపాయి.

ఈ వనిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, గోవా, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, సిక్కింతో పాటు ఉత్తరప్రదేశ్ పూర్తి చేశాయి.

సేవల అందజేతలో లోపం, మోసం చేయడం వగైరా అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు, ఇబ్బందులు, సలహాలను కేంద్రీకృత ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పర్యవేక్షణ వ్యవస్థ (సెంట్రలైజ్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్ అండ్ మానిటరింగ్ సిస్టమ్.. సీపీజీఆర్ఏఎంఎస్) పోర్టల్ ద్వారా పర్యాటక శాఖ స్వీకరిస్తోంది. పౌరులు పర్యటనకు సంబంధించిన తమ ఫిర్యాదులను దాఖలు చేయడానికి సీపీజీఆర్ఏఎంఎస్ పోర్టల్ వారంలో 24 గంటలూ అందుబాటులో ఉంటోంది. విదేశీ టూరిస్టులు కూడా తమ ఫిర్యాదుల్నీ, తమకు ఎదురైన ఇబ్బందుల్నీ .. భారత్‌లో నమోదైన మొబైల్ నంబరు ద్వారా.. ఈ పోర్టల్‌లో నమోదు చేయవచ్చు. పర్యాటకులకు ప్రయాణాన్ని సురక్షితమైనదిగానూ, పదిలమైందిగానూ తీర్చిదిద్దడానికి పర్యటన మంత్రిత్వ శాఖ నిరంతరం చేస్తున్న కృషిలో భాగంగా, వారంలో 24 గంటల పాటూ అనేక భాషల్లో టూరిస్ట్ హెల్ప్‌లైనును.. 1800 111363 టోల్‌ఫ్రీ నంబరుతో.. ఏర్పాటు చేసింది. ఇది కాక 10 అంతర్జాతీయ భాషలు (జర్మన్, ఫ్రెంచ్, స్పానిష్, ఇటాలియన్, పోర్చుగీస్, రష్యన్, చైనీస్, జాపనీస్, కొరియన్, అరబిక్) సహా హిందీ, ఇంగ్లీషు.. మొత్తం 12 భాషల్లో.. 1363 కోడ్ నంబరుతో కూడా సహాయక వ్యవస్థను దేశీ, విదేశీ పర్యాట కులకు అందుబాటులో ఉంచారు.

భారత్‌లో ప్రయాణానికి సంబంధించిన సమాచారం తాలూకు సహాయక సేవల్నీ, ఇండియాలో ప్రయాణిస్తున్న పర్యాటకులు ఒకవేళ ఆపదలో చిక్కుకున్నట్లయితే వారికి అవసరమైన మార్గదర్శనాన్నీ వీటి ద్వారా అందిస్తున్నారు.




# ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాల అభివృద్ధి

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:పర్యాటక ప్రదేశాల అభివృద్ధి, ప్రచార బాధ్యతలను ప్రధానంగా సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం/ కేంద్రపాలిత ప్రాంత పరిపాలన యంత్రాంగం చేపడతాయి.

మూలధన పెట్టుబడి కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సాయం (ఎస్ఏఎస్‌సీఐ) ? ప్రపంచ స్థాయిలో ప్రసిద్ధ పర్యాటక కేంద్రాల అభివృద్ధి' కార్యక్రమం ద్వారా.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పంజాబ్ సహా 23 రాష్ట్రాల్లో రూ. 3295.76 కోట్లతో 40 ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. దేశంలోని అద్భుత పర్యాటక కేంద్రాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం, ప్రపంచ వ్యాప్తంగా వాటికి ప్రత్యేక గుర్తింపును తేవడం, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ దీని ప్రధాన లక్ష్యం. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్వీకరించిన ప్రతిపాదనలు, ఈ విషయంలో అధికారిక ప్రమాణాల ఆధారంగా ప్రాజెక్టులను గుర్తించారు. ఎస్ఏఎస్‌సీఐ పరిధిలోని ప్రాజెక్టులను సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఇందుకోసం వ్యయ విభాగం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులను మంజూరు చేసింది / విడుదల చేసింది. పంజాబ్ సహా ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా మంజూరైన ప్రాజెక్టులు, నిధుల వివరాలను జత చేశాం.

ప్రస్తుతం ఎస్ఏఎస్‌సీఐ పథకం కింద మరిన్ని ప్రాజెక్టులను మంజూరు చేసే ప్రతిపాదన లేదు. అయితే, కేంద్ర ప్రభుత్వ పథకాలైన స్వదేశఈ దర్శన్, స్వదేశీ దర్శన్ 2.0, దాని ఉప పథకం 'సవాళ్లనెదుర్కొంటున్న పర్యాటక ప్రదేశాల అభివృద్ధి (చాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్- సీబీడీడీ)', 'తీర్థయాత్రల పునరుజ్జీవం, ఆధ్యాత్మిక వారసత్వ అభివృద్ధి కార్యక్రమం (ప్రసాద్) కింద... దేశంలో పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెరుగైన పర్యాటక అనుభవాన్ని అందించడం కోసం పర్యాటక మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలు / కేంద్రపాలిత ప్రాంత పరిపాలన యంత్రాంగాలకు ఆర్థిక సాయాన్ని అందిస్తుంది.

ఇందుకోసం పథకం మార్గదర్శకాలు, ప్రభుత్వ సూచనలు, నిధుల లభ్యత మొదలైన అంశాలకు అనుగుణంగా సంబంధిత పథకాల కింద రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రతిపాదనలు అందించాల్సి ఉంటుంది. దీని ప్రకారం స్వదేశీ దర్శన్ కింద రూ.5290.33 కోట్ల విలువైన 76 ప్రాజెక్టులు, స్వదేశీ దర్శన్ 2.0 కింద రూ.2208.27 కోట్ల విలువైన 53 ప్రాజెక్టులు, సీబీడీడీ కింద రూ.648.11 కోట్ల విలువైన 36 ప్రాజెక్టులు, పంజాబ్ సహా దేశవ్యాప్తంగా ప్రసాద్ పథకంలో భాగంగా రూ.1726.74 కోట్ల విలువైన 54 ప్రాజెక్టులను పర్యాటక మంత్రిత్వ శాఖ మంజూరు చేసింది.

# 'ఐఐఎస్ఎఫ్-2025'లో ఏఐ చోదిత వికసిత భారత్ దిశగా
# ప్రధానమంత్రి దార్శనికతపై పరిశ్రమ అగ్రగాముల ప్రశంసలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:న్యూఢిల్లీలో డిసెంబరు 6న ప్రారంభమైన 'భారత అంతర్జాతీయ విజ్ఞానోత్సవం-2025' (ఐఐఎస్ఎఫ్) ఈ ఏడాది నిర్వహిం చిన అత్యంత ప్రభావశీల విజ్ఞానోత్సవాల్లో ఒకటిగా నిలిచింది. ఈ మేరకు వికసిత భారత్-2047 దిశగా దేశం కృషిని బలోపేతం చేయడంపై ఇది యువ మేధకు స్ఫూర్తినిచ్చింది. ఈ నేపథ్యంలో ఇవాళ 3వ రోజు కార్యక్రమాల్లో భాగంగా "కృత్రిమ మేధ-సార్వజనీన కృత్రిమ మేధ: భవిష్యత్ మేధా శక్తి" ఇతివృత్తంగా ఉన్నతస్థాయి బృంద గోష్ఠి సాగింది. విద్యా, పారిశ్రామిక, పరిశోధన రంగాల నుంచి ప్రముఖులను ఇది ఒకే వేదికపైకి చేర్చింది. కృత్రిమ మేధ నుంచి సార్వజనీన కృత్రిమ మేధ వైపు పరిణామం శాస్త్రవిజ్ఞానం-ఆవిష్కరణలు-మానవాళి భవిష్యత్తును ప్రభావితం చేసే అంశంపై గోష్ఠిలో నిపుణులు ప్రధానంగా చర్చించారు.

ఈ గోష్ఠిలో ఐఐటీ-రోపార్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజీవ్ ఆహుజా, ఇంటెల్ డేటా సెంటర్ కస్టమర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ గోపాల్ కృష్ణ భట్, ఎన్‌విడియా హెచ్‌పీసీ-ఏఐ స్ట్రాటజిక్ బిజినెస్ హెడ్ వివేక్ కుమార్ రాయ్, సర్వం ఏఐ సంస్థ సహ వ్యవస్థాపకుడు ప్రత్యూష్ కుమార్ వంటి ప్రముఖులు కీలక వక్తలుగా పాల్గొన్నారు.

వికసిత భారత్‌పై ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా ఏఐ మిషన్

ఐఐటీ-రోపార్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజీవ్ ఆహుజా మొదట పాఠశాల విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. యువతరం ప్రతిభ, సుసంపన్న దేశీయ సమాచార వ్యవస్థ అండగా 2035 కల్లా ప్రపంచ ఏఐ అగ్రగామిగా రూపొందడానికి భారత్ సిద్ధమవుతోందని చెప్పారు. ప్రధానమంత్రి ప్రకటించిన 'ఇండియా ఏఐ మిషన్' దేశవ్యాప్తంగా కోటి మంది యువతకు 'ఏఐ'లో శిక్షణ ఇవ్వడానికి వీలుగా రూపొందిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం జాతీయ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన, స్వదేశీ ఏఐ నమూనాల రూపకల్పనతోపాటు బాధ్యతా యుత-నైతిక కృత్రిమ మేధను ప్రోత్సహిస్తుందని ఆయన వివరించారు.

డిజిటల్ ఆరోగ్య సంరక్షణ, స్మార్ట్ సిటీలు, అగ్రిటెక్ తదితర ప్రాధాన్య రంగాల్లో ఏఐ సాంకేతికతల అమలుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఒక కార్యక్రమం అమలు చేస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా దేశంలోని మూడు జాతీయ రంగాల ఏఐ కేంద్రాలు వ్యవసాయంపై దృష్టి సారిస్తాయని, వీటిలో ఒక కేంద్రాన్ని ఐఐటీ-రోపార్ నిర్వహిస్తుందని ఆయన వెల్లడించారు.

మానవశక్తి, డేటా, శాస్త్ర విజ్ఞానాసక్తిలో భారత్ సామర్థ్యమే దేశాన్ని సెమీకండక్టర్ తయారీకి ప్రపంచ కూడలిగా మార్చగలదని ప్రొఫెసర్ ఆహుజా పేర్కొన్నారు. ప్రధానమంత్రి నిర్దేశిత సాంకేతిక స్వావలంబన, వికసిత భారత్ దార్శనికతకు ఇది మూల స్తంభమని తెలిపారు.

భారత్లో 'డీప్-టెక్' సామర్థ్యం ఇనుమడిస్తోంది: పారిశ్రామికవేత్తలు

ఇంటెల్ డేటా సెంటర్ కస్టమర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ గోపాల్ కృష్ణ భట్ ప్రసంగిస్తూ- సర్వర్ డిజైన్, చిప్ల రూపకల్పన, హైపెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ హార్డ్ వేర్‌లో భారత్ వేగంగా పురోగమిస్తున్న తీరును వివరించారు. చిప్ దిగుమతి పరాధీనత స్థాయి నుంచి స్వదేశీ సిస్టమ్ డిజైన్-తయారీ స్థాయికి చేరుతున్న తీరును వివరిస్తూ- 'రుద్ర' సర్వర్ ప్లాట్‌ఫామ్‌లో సిడాక్‌తో ఇంటెల్ భాగస్వామ్యం వంటి భాగస్వామ్యాలను ఆయన ఉదాహరించారు.

డజన్ల కొద్దీ దేశీయ సర్వర్, డేటా-సెంటర్ హార్డ్ వేర్ డిజైన్లు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వ సెమీకండక్టర్, డిజిటల్ మౌలిక సదుపాయాల ద్వారా లభించిన ప్రోత్సాహం సృష్టించిన వేగాన్ని ఇవి ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు. ఆవిష్కరణకు పునాది ఉత్సుకతేనని స్పష్టం చేస్తూ- శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి పెంచుకోవాల్సిందిగా విద్యార్థులకు ఉద్బోధించారు.

విజ్ఞాన శాస్త్ర.. సామాజిక రంగాల్లో ఏఐ వినియోగాన్ని ప్రదర్శించిన ఎన్‌విడియా

ఎన్‌విడియా హెచ్‌పీసీ-ఏఐ స్ట్రాటజిక్ బిజినెస్ హెడ్ వివేక్ కుమార్ రాయ్ మాట్లాడుతూ- ఔషధ రూపకల్పన, వాతావరణ మోడలింగ్, మెటీరియల్ సైన్స్, ఆటోమోటివ్ డిజైన్ సహా శాస్త్రీయ ఆవిష్కరణలు 'ఏఐ'తో ఎలా రూపాంతరం చెందుతున్నాయో స్పష్టం చేశారు. వాతావరణ అంచనాల నుంచి సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల దాకా జాతీయ మిషన్లను జీపీయూ ఆధారిత కంప్యూటింగ్ వేగవంతం చేసే తీరును కూడా ఆయన వివరించారు. కాగా, దీనికి సంబంధించి భారత పరిశోధన సంస్థలు, మంత్రిత్వ శాఖలతో సన్నిహితంగా ఎన్‌విడియా సంస్థ కృషి చేస్తోంది.

'ప్రతి పౌరుడికీ ప్రయోజనం చేకూర్చే ప్రజాస్వామిక శక్తిగా సాంకేతికత'పై ప్రధానమంత్రి దృక్కోణానికి అనుగుణంగా ఏఐ నేడు భాషాపరమైన అవరోధాలను అధిగమించి, వైవిధ్యభరిత దేశ జనాభాకు మద్దతిస్తోందని ఆయన వివరించారు.

డిజిటల్ సార్వజనీనతకు కేంద్రకంగా భారతీయ భాషా ఏఐ

'సర్వం ఏఐ' సంస్థ సహ వ్యవస్థాపకుడు ప్రత్యూష్ కుమార్ తన ప్రసంగంలో భాగంగా- ఇండియా ఏఐ మిషన్ కింద రూపొందుతున్న బహుభాషా ఏఐ వ్యవస్థలను ప్రదర్శించారు. ఇందులో ప్రభుత్వం ఈ ఏడాది ఆరంభంలో భారతీయ భాషల కోసం ఎంపిక చేసిన తొలి భారత ప్రాథమిక లార్జ్ లాంగ్వేజ్ మోడల్ (ఎల్ఎల్ఎం) కూడా ఉంది.

వ్యవసాయం, ఆర్థిక శాస్త్రం, వాతావరణ వ్యవస్థ సంబంధిత అనువర్తనాలు సహా శాస్త్రీయ విశ్లేషణ, నిర్ణయాత్మకత, ప్రభుత్వ విధానాలను ముందుకు తీసుకెళ్లడంలో ఏఐ పాత్రను చర్చాగోష్ఠి ఇతివృత్తం "విజ్ఞానంతో సత్ఫలితం"తో సంధానిస్తూ వివరణ ఇచ్చారు.

నేడు ప్రతి వృత్తిలో ఏఐ అంతర్భాగంగా మారుతోందని ఆయన చెప్పారు. అందరికీ సౌభాగ్యం దిశగా భారత-కేంద్రీకృత డేటా, నమూనాలు, భాషా సాంకేతికతల అవసరాన్ని స్పష్టం చేశారు. ఇది సమ్మిళిత వృద్ధి, సాంకేతికత చోదిత అభివృద్ధిపై ప్రధానమంత్రి దృక్కోణాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

ఏఐ.. ఏజీఐ - ఉజ్వల భవిత: బృంద గోష్ఠి

కీలక వక్తల ప్రసంగాల తర్వాత జేవియర్ కురియన్ (నీసా), గణేష్ గోపాలన్ (జ్ఞాని.ఏఐ), డాక్టర్ మనీష్ మోదాని (ఎన్‌విడియా)ల బృందగోష్ఠి ఆసక్తికరంగా సాగింది. భారత్‌లో ఎంటర్‌ప్రైజ్ ఏఐ అనుసరణ నేడు ప్రయోగానికన్నా అవసరంగా మారిందని జేవియర్ కురియన్ వ్యాఖ్యానించారు. అలాగే బీఎఫ్ఎస్ఐ, తయారీ, ఆరోగ్య సంరక్షణ, పౌర సేవలలో ఏఐ ఆధారిత సాంకేతికతల వినియోగం వేగంగా పెరుగుతోంది. ఆవిష్కరణ చోదిత ఆలోచనల ప్రాధాన్యాన్ని ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా 'ఇండియా ఏఐ మిషన్' ద్వారా ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాన్ని ప్రశంసించారు.

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వ సరైన మార్గంలో పయనిస్తున్నదని గణేష్ గోపాలన్ పేర్కొన్నారు. ఈ మేరకు వికసిత భారత్ రూపకల్పన లో 'ఏఐ'ని జాతీయ వైవిధ్య సాంకేతికతగా అభివర్ణించారు. 'ఇండియాఏఐ మిషన్' కింద స్వతంత్ర డేటాసెట్‌లు, ఫౌండేషన్ మోడళ్లు, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌లు, జ్ఞాని.ఏఐ వంటి కంపెనీలు ప్రపంచవ్యాప్త విశిష్ట భారతీయ నమూనాల రూపకల్పనకు వీలు కల్పిస్తున్న తీరును ఆయన వివరించారు. ప్రభుత్వ విభాగాలు ఎన్నడూలేని స్థాయిలో 'ఏఐ'ని అనుసరిస్తున్నాయని, స్వయంచలిత బహుభాషా గళ వ్యవస్థ నిత్యం బిలియన్ల కొద్దీ టోకెన్లను నిర్వహిస్తున్నదని చెపపారు. మొత్తం మీద ఏఐ విస్తరణలో భారత్ నేడు అనేక అభివృద్ధి చెందిన దేశాలకన్నా ముందంజ వేసిందని చెప్పారు.

దేశంలో వేగంగా విస్తరిస్తున్న హెచ్‌పీసీ, జీపీయూ ఆధారిత మౌలిక సదుపాయాలు, వాతావరణ మోడలింగ్ నుంచి భాషా సాంకేతికతల వరకు ఆయా రంగాల్లో పరిశోధన ఫలితాలను ద్విగుణీకృతం చేస్తున్నాయని డాక్టర్ మనీష్ మోదానీ వివరించారు. 'ఏఐ' నుంచి 'ఏజీఐ' వైపు ప్రపంచ పరిణామానికి మార్గనిర్దేశం చేయడంలో భారత డేటా స్థాయి, భాషా వైవిధ్యం, శాస్త్ర విజ్ఞాన ప్రతిభ మన దేశాన్ని అగ్ర స్థానాన నిలుపుతాయని ఆయన అన్నారు.

నేటి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అన్ని చర్చా గోష్ఠులలో గౌరవనీయ ప్రధాన మంత్రి నాయకత్వాన ప్రభుత్వం వైపు నుంచి విధానపరంగా లభిస్తున్న బలమైన మద్దతును వక్తలు ప్రముఖంగా ప్రస్తావించారు. దీనికితోడు దేశ యువజన బలం 'ఏఐ-ఏజీఐ'లలో భారత్‌ను ప్రపంచ అగ్రస్థానం వైపు నిర్ణయాత్మక పథాన నడిపిస్తుందని పలుమార్లు స్పష్టం చేశారు.

చివరగా- ఏఐ ఉపకరణాల వినియోగం ప్రారంభించాలని, డీప్ టెక్ సాంకేతికతలను అనుసరించాలని, అంతేకాకుండా దేశం 2047 నాటికి శాస్త్రజ్ఞానం, ఆవిష్కరణల చోదిత వికసిత భారత్‌గా రూపొందాలనే సంకల్పాన్ని సాకారం చేసుకోవడంలో తమ వంతు పాత్ర పోషించాలని విద్యార్థులకు ఉద్బోధించారు.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు 22 నుంచి ట్రైనింగ్ !!

తిరుపతి, డిసెంబర్ 9:ఆంధ్రప్రదేశ్ లో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 22 నుంచి శిక్షణ మొదలుకానుంది. ముందుగా ఈ నెల 16న మంగళగిరి బెటాలియన్ లోని పరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ శిక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులు వారి తల్లిదండ్రులతో సహా ఈ ప్రారంభకార్యక్రమానికి హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. వారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. అనంతరం.. అభ్యర్థులంతా వారి సొంత ఊళ్లకు వెళ్లి, తిరిగి 22వ తేదీ లోపు వారికి కేటాయించిన పీటీసీ, డీటీసీ, బీటీసీల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

అక్కడ 9 నెలల పాటు వారికి శిక్షణ ఉంటుంది. తొలి విడత నాలుగున్నర నెలల పాటు శిక్షణ పూర్తయ్యాక వారం రోజుల పాటు సెలవులిస్తారు. తర్వాత రెండో విడత శిక్షణ ఉంటుంది. మొత్తం 6,100 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ కాగా, 6,015 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

యాంటిసిడెంట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయ్యాక వారిలో 5,551 మంది 'ఫిట్ ఫర్ ట్రైనింగ్ (శిక్షణకు అర్హత)' సర్టిఫికేట్ పొందారు. వీరందరికీ ఇప్పుడు శిక్షణ ఇవ్వనున్నారు.

ఇదిలా ఉండగా.. ఉద్యోగాలకు ఎంపికైన సివిల్ కానిస్టేబుల్ (3507) లకు ఈనెల 22 నుంచి వారి, వారికి కేటాయించిన కేంద్రాలలో శిక్షణ ఇవ్వనున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా మహిళ (1063) కానిస్టేబుల్స్ కు ఒంగోలు, అనంతపురం పోలీసు ట్రైనింగ్ సెంటర్స్ లో శిక్షణ ఇవ్వనున్నారు. అదేవిధంగా పురుష (2444) లకు రాష్ట్రవ్యాప్తంగా 9 కేంద్రాల్లో శిక్షణ ఇస్తారు.

పోలీసు ట్రైనింగ్ సెంటర్లు( పి టి సి) అయిన తిరుపతి, అనంతపురంలో జిల్లా ట్రైనింగ్ సెంటర్లు( డిటిసి) అయిన శ్రీకాకుళం, పెదవేగి (ఏలూరు), ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం కేంద్రాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి.

కాగా శిక్షణకు ఎంపికైన అభ్యర్థులు ఈనెల 21వ తేదీలోగా వారి వారికి కేటాయించిన కేంద్రాలలో రిపోర్టు చేయవలసిందిగా ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. 9 నెలల పాటు శిక్షణ ఉంటుంది. తొలి విడత నాలుగున్నర నెలల పాటు శిక్షణ పూర్తయ్యాక? వారం రోజుల పాటు సెలవులిస్తారు. తర్వాత రెండో విడత శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

# అందుబాటులోకి తెస్తాం..
## -అసంపూర్తిగా షాదీఖానా భవనం
## -మైనార్టీ పెద్దలతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే రాము



అమరావతి, డిసెంబర్ 9 ముస్లిం సోదరులకు భావోద్వేగంతో కూడుకున్న షాదీఖానా భవనాన్నినిర్మించి అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. 7 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మోడల్ షాదీఖానా భవన నిర్మాణానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. గుడివాడ పట్టణం బైపాస్ రోడ్డులోని షాదీ ఖానాను ఈ రోజు మధ్యాహ్నం మైనార్టీ పెద్దలతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. మొక్కలతో నిండిన షాదీఖానా ప్రాంగణాన్ని చూసిన ఆయన, స్వయంగా జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టారు.

ఎమ్మెల్యే చొరవను చూసిన మైనార్టీ నాయకులు తామంతా ఐక్యంగా పనిచేస్తూ రెండు రోజుల్లో ప్రాంగణాన్ని శుభ్రం చేస్తామని హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ నిర్లక్ష్యానికి తావు లేకుండా జంగిల్ క్లియరెన్స్ పనులు చేయాలని నాయకులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ముందుగా షాదీఖానా భవనం అసంపూర్తిగా నిలిచిపోవడానికి గల కారణాలను జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో షాదీ ఖానా నిర్మాణ పనులకు ప్లాన్ మరియు అంచనాల రూపొందించాల్సిందిగా అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కొత్తగా నిధులు మంజూరు చేయించి, 7వేల చదరపు అడుగుల్లో, అందరికీ సౌకర్యవంతంగా ఉండేలా నూతన భవనం నిర్మించేలా చర్యలు తీసుకుంటామని మైనార్టీ నేతలకు ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేశారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు.. గుడివాడలో ముస్లిం సోదరులందరికీ షాదీఖానా అంటే భావోద్వేగంతో కూడుకున్నదన్నారు. కూటమి ప్రభుత్వంలో 7వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యంత సౌకర్యవంతంగా షాదీఖానాను మోడల్ భవనంగా నిర్మిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. దురదృష్టవశాత్తు గుడివాడలో అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, వారికి స్థానిక ఎన్నికలు జరిగినా ఇష్టం ఉండదని, అభివృద్ధి పనులు అడ్డుకునేందుకు కోర్టులకు వెళుతున్నారని మండిపడ్డారు.

కార్యక్రమంలో డిస్టిక్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ అబ్దుల్ రబ్బాని, ఏఈ రాజేష్, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్,గుడివాడ టిడిపి (ఆఖ) అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఎం.ఈ. ప్రసాద్,మైనార్టీ నాయకులు షేక్ ఇబ్రహీం, షేక్ జానీ, సయ్యద్ జబిన్, రషీద్ బేగ్, ఇస్సాక్, రబ్బాని, మౌలాలి, రఫీ, ఇర్ఫాన్, ముజాహిద్, సర్కార్, అబ్దుల్ సత్తార్, మహమ్మద్ బేగ్, అబ్దుల్ ఆలీం, నూర్, మోబిన్, మోహిన్, రబ్బాని, చానా, సుభాని, అలీ, మల్లికా బేగం, ఆస్మా, నోరా, అజి మున్నీసా, లతిఫున్నిసా, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పంద్రాజు సాంబయ్య, గోకవరపు సునీల్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : ఎస్పీ నరసింహ

నల్గొండ, డిసెంబర్ 9 నరసింహఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సూర్యాపేట జిల్లాలో మొదటి విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న సూర్యాపేట, ఆత్మకూరు, నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి, అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి ఎనిమిది మండలాల్లో మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల ప్రచార సమయం ముగిసిందన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత ప్రచారం చేయకూడదన్నారు. డబ్బు, మద్యం, బహుమతులు అంటూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేయవద్దన్నారు. ఓటరు వరుస క్రమంలో నిల్చుని ఓటును వినియోగించుకోవాలని, వృద్ధులు, వికలాంగులు ఓటు హక్కు ముందుగా వినియోగించుకునే అవకాశం కల్పించాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా ఉండరాదని, 100 మీటర్ల పరిధిలో ఓటు వేయమని అభ్యర్థించరాదని, 200 మీటర్ల పరిధిలో టెంట్లు ఏర్పాటు చేయొద్దని, కరపత్రాలు పంచడం, గుర్తులు చూపడం లాంటివి చేయొద్దన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను ఇబ్బందులు పెట్టడం, ప్రలోభాలు గురిచేయడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాపై జిల్లా పోలీస్ శాఖ నిశిత పరిశీలన ఉందన్నారు.

ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించినా, తప్పుడు సమాచారం ప్రచారం చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు. విజయోత్సవ ర్యాలీలకు, బాణాసంచాకు, డీజేలకు అనుమతి లేదన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధన ఉల్లంఘించినట్లైతే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

మొదటి విడుత ఎన్నికలు జరగనున్న మండలాల్లో 15 వందల మంది పోలీస్ సిబ్బందితో ఎన్నికలకు ఐదు అంచెల పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ బూతుల వద్ద, పోలింగ్ లొకేషన్ ల వద్ద, 100 మీటర్ల పరిధి, 200 మీటర్ల పరిధిలో, స్ట్రైకింగ్ ఫోర్సు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎన్నికల నియమావళి అమలు టీమ్స్, రూట్ మొబైల్ సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఆన్‌లైన్ వెబ్ కాస్టింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు.

సీసీ కెమెరాలు, కెమెరాలతో ఎన్నికలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఎస్పీ వెల్లడించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం
## భక్తులను ఆకట్టుకున్న శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం




భువనగిరి డిసెంబర్ 9: కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఆధ్యాత్మిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.. ఉదయం శుభప్రభాత వేళలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు.

అంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారితో పాటు 33 కోట్లదేవతల గోపృష్ఠ దర్శనం భక్తులకు కల్పించారు. ఉదయం 5:45 గంటలకు అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణల నడుమ సువర్ణ బిందె తీర్థాన్ని బంగారు బావి నుంచి తీసుకువచ్చారు.

6 గంటలకు మేళతాళ మంగళధ్వనుల మధ్య స్వామివారికి తోమాల సేవ నయనానందకరంగా నిర్వహించారు. 7 గంటలకు సుగంధభరిత పుష్పమాలలు, స్వర్ణాభరణాలతో అలంకరించిన స్వామివారికి సహస్రనామార్చన సేవ ఘనంగా నిర్వహించారు. దివ్యక్షేత్రమైన స్వర్ణగిరిలో భక్తుల లోకక్షేమం కోసం శ్రీ సుదర్శన నరసింహ హవనం ప్రత్యేకంగా నిర్వహించబడింది.

10:30 గంటలకు నిత్య కళ్యాణ మహోత్సవం జరిగింది. అర్చక స్వాములు స్వామివారిని పట్టు పీతాంబరాలతో అలంకరించి, పవిత్ర వేదమంత్రోచ్చారణల మధ్య ఈ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పరవశై ఆనందభరితులయ్యారు.

ప్రతిరోజూ నిర్వహించే నిత్యాన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు 3,000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 గంటలకు స్వామివారు మాడవీధులలో ఊరేగుతూ భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. గోవింద నామస్మరణల మధ్య మేళతాళ, మృదంగ మంగళధ్వనులు మార్మోగాయి.

తిరువీధి ఉత్సవం అనంతరం, స్వామివారు సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనై, భక్తులకు దివ్య దర్శనం అందించారు. అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని అనిర్వచనీయమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. ఈ ఉత్సవానికి పలువురు ప్రముఖులు కూడా హాజరయ్యారు.

# ఘంటసాలలో ఉచిత వైద్య శిబిరం

అమరావతి, డిసెంబర్ 9 ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల బాపట్ల వారు జాతీయ సేవ పథకంలో (ఎన్ఎస్ఎస్)లో భాగంగా ఘంటసాల గ్రామంలోని ప్రాథమిక అరోగ్య కేంద్రం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యులు ప్రమోద్, రేపల్లె నుంచి సంజీవని ఎమర్జెన్సీ, స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డా. ఎన్.చలపతి, వారి సిబ్బంది సోని, శ్రవణ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా.ప్రమోద్, డా.చలపతి రక్తదానం, అవయవ దానం యొక్క ప్రాముఖ్యతను గ్రామస్థులకు వివరించారు. గ్రామస్థులకు ఉచితంగా బీపీ, షుగర్ టెస్టుల(ాబీణజీతీ బివబబిబ)ను చేసి మందులను అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మాజీ వైస్ చైర్మన్ జి.వెంకట రామకృష్ణ, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, డా.సి.సంధ్యారాణి, డా.జి.విజయ్ కుమార్, డా.ఏ.జి.సువర్ణలత విచ్చేశారు.

# ఆర్టీసీ బస్సుల్లో స్వీట్ల పంపిణీ

యాదాద్రి డిసెంబర్ 9:జాతీయ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించి 2 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఈ రోజు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దనీ జయశ్రీ,అన్నెపు పద్మ, కుర్మిల ప్రమీల లు పాల్గొన్నారు.

# ఇది న్యాయవ్యవస్థను బెదిరించే ప్రయత్నమే-మండిపడ్డ పవన్ కల్యాణ్

అమరావతి, డిసెంబర్ 9న్యాయవ్యవస్థను భయపెట్టేలా, రాజకీయ పక్షపాతంతో వ్యవహరిస్తూ సెక్యులరిజం పేరుతో న్యాయమూర్తులపై దాడులు జరుగుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హిందూ విశ్వాసాలకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తిపై అభిశంసన పిటిషన్‌కు ప్రయత్నించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఆయన పేర్కొన్నారు.



శబరిమల ఆలయంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం మార్చినపుడు దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వెలువడ్డాయని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఆ తీర్పు వల్ల సామాజిక అశాంతి చెలరేగినా.. అప్పట్లో ఏ న్యాయమూర్తిపైనా అభిశంసన ప్రతిపాదన తీసుకురాలేదని తెలిపారు. కేవలం తీర్పుపై న్యాయపరమైన పునఃపరిశీలన మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. అలాగే ఓ మాజీ సీజేఐ హిందూ భక్తుల విశ్వాసాన్ని కించపరిచేలా చేసిన వ్యాఖ్యలపై కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అదే ఆ మాజీ సీజేఐపై న్యాయవాది విమర్శలు చేస్తే మాత్రం అన్ని రాజకీయ పార్టీలు ఖండించాయని తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి చర్యలు తీసుకుని రాజకీయ పార్టీలు.. ఇప్పుడు హిందూ ఆలయానికి చెందిన భూమిలో దీపం వెలిగించడం, సంప్రదాయాలను పాటించడం భక్తుల హక్కు అని తీర్పు ఇచ్చిన మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకున్నారని మండిపడ్డారు. ఆ తీర్పునకు ప్రతిగా డీఎంకే నేతృత్వంలోని ఇండియా కూటమి ఎంపీలు 120 మందికిపైగా న్యాయమూర్తి అభిశంసనకు నోటీసులు ఇవ్వడం రాజకీయ బెదిరింపులేనని స్పష్టం చేశారు.

భారత రాజ్యాంగం ప్రకారం న్యాయమూర్తిని తొలగించాలంటే 'సాక్ష్యాలతో నిర్ధారిత దుర్వినియోగం లేదా అశక్తత' అవసరమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కేవలం ఒక తీర్పు నచ్చలేదన్న కారణంతో ఇంపీచ్‌మెంట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ బెదిరింపేనని అన్నారు. హిందూ సంప్రదాయాలు, విశ్వాసాలపై కేసుల్లో తీర్పులు ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్న సందేశాన్ని పంపే ప్రయత్నమే ఇదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలు న్యాయవ్యవస్థ స్వతంత్రతకు ముప్పుగా మారుతున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. రాజకీయ పక్షపాతం లేకుండా న్యాయవ్యవస్థ స్వతంత్రంగా పనిచేయాలంటే సంస్థాగత మద్దతు అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆలయ వ్యవహారాలను భక్తులే స్వయంగా నిర్వహించుకునేలా సనాతన ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటు అవసరమని స్పష్టం చేశారు. రాజకీయ జోక్యం లేకుండా, మతపరమైన వ్యవహారాలు శాంతియుతంగా సాగేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు.

